శ్రీరామాయనమః

పురవర్ణనము.

శ్రీ భద్రాచల సీతారామచంద్ర మహాప్రభువారి

యాస్థానవిద్వాంసుడగు

వేదాంతం శ్రీరామశాస్త్రిగారిచే

రచియింపబడి

కృతిపతి

భద్రాచలములో పోలీసు డిప్యూటీ సూపరెంటెండెంటు

నుసర్ల సత్యనారాయణ గారిచే

ప్రకటింపబడియె.

మొదటికూర్పు 500 ప్రతులు,

శ్రీ సుజనరంజనీ ముద్రాక్షరశాల న్ముద్రితము.

కాకినాడ.

1931

[illegible]
[illegible]
[illegible]

శ్రీ గణేశాయ నమః

కృతి సమర్పణము.

శ్రీమాన్ ధీమాన్ యశస్వీ ద్విజకుల కలశాంభోధి రాకా శశాంకః।
శ్రీ సుబ్రహ్మణ్య విద్వన్మణి కృతతపసాం పుత్రరూపో విపాకః।
సౌమ్యత్వేచా ద్వితీయ స్సుసరళకులజ స్సత్యనారాయణాఖ్యో।
భద్రాద్ర్యారక్షకేశ స్సుజన విబుధానాం ద్వారమందారకల్పః॥ 1

తాత్పర్యము: శ్రీమంతుడును, బుద్ధిశాలియు, నతిసౌమ్యుడును, పండితుల గౌరవించుచు కీర్తినొందినవాడును, సుసర్ల సుబ్రహ్మణ్య శాస్త్రులవారి కుమారుడును నగు సత్యనారాయణ యను మహాశయుడు భద్రాద్రిలో పోలీసుల యధికార డిప్యూటీ సూపరింటెండెంటు గాయెను.

చిత్రం భవతి యదయం సత్యనారాయణాఖ్యో।
భద్రారక్షాధిపతి పదవీం భద్రశైలే భునక్తి।
ఆశం సంతేపరఘు యుగళీ పద్మపత్రాభిరామాః।
తస్యార్హత్వాం సకల జగతీ ధారిణే నేత్రబాహః॥ 2

తా॥ పెద్దపెద్ద తలుపుల గడియలవలె పొడవులగు చేతులును, తామరరేకులవంటి కన్నులును, నితడు మహారాజు కాదగునని దెల్పుచుండ నీపాటి యధికార మీతనికి గల్గుట యొక చిత్రమా?

సుసరలకుల సింధౌ సత్యనారాయణాఖ్యః।
కువలయహిత కర్తా జగ్మివాన్నూత్న చంద్రః।
జనయతి ననుచిత్రం తస్య సంకోచభావం।
పరయువతి ముఖాబ్జం దర్శనాల్లబ్ధకాంతి॥ 3

తా॥ కువలయహితకర్తయై పరస్త్రీ ముఖపద్మమును వికసింప చేసియును, తాను దాని జూచి సంకోచము నొందును గాన నీతడు సుసర్ల కులమను సముద్రమున బుట్టిన నూతన చంద్రుడు. (ఈతడు పరస్త్రీ పరాఙ్ముఖుడును, భూవలయమునకు మేలు చేయువాడును, సుందరుడును.)

చక్రేపద్మశతేనయస్య జనకః స్తోత్రం హరేస్సూరిరాట్ ।
ధీరాణాం జననీ త్రిలోకవిదితా వాసస్థలీ బొబ్బిలీ ।
తర్కవ్యాకృతి ముఖ్యశాస్త్ర గురవః ఖ్యాతాశ్చయత్పూర్వజాః ।
ఆయుష్మాన్ భవతాచ్చిరం సుసరల శ్రీ సత్యనారాయణః ॥ 4

తా॥ ధీరజనని యగు బొబ్బిలి యీతని కాపురము. వీరి పూర్వులు తర్కవ్యాకరణాది శాస్త్రముల జదివినవారు. బొబ్బిలి యాస్థాన కవియై వీరి తండ్రి హరిశతకమును రచించెను.

అస్మాదభ్యుదయోధి కోస్తు విదుషామాశీర్విశేషాద్ధరా ।
భక్తిర్భద్రగిరీంద్ర మస్తకతురాషాడత్ర భూషాయితే ।
ఆయుష్మత్సుగుణాన్వితై స్సుతనయైర్యుక్తోస్తు వాసస్సదా ।
శ్రీమన్నస్తు శుభం తవేహసతతం భోస్సత్యనారాయణ ॥ 5

తా॥ సుసర్ల సత్యనారాయణ మహాశయా! పండితుల యాశీః ప్రభావమువలన నిప్పటికంటె నెక్కువయగు నభ్యుదయమును, శ్రీరామునియందు భక్తియు, నాయుష్మత్సుగుణానేక సుపుత్రావాప్తియు, శుభసంతతియు నీకు కలుగుగాక!

ఇత్యాశీర్వినియుజ్య భద్రగిరిరాడాస్థాన ధీరేణ స ।
ద్వేదాంతాన్వయ శేష పండితతనూజాతేనయద్వర్ణనం ।
భద్రాద్రేః కృతమేతదర్పితమ భూచ్ఛ్రేయః కృతేచద్వయోః ।
శ్రీరామేణతదిచ్ఛయా సుసరల శ్రీ సత్యనారాయణే ॥ 6

తా॥ అని యాశీర్వదించి వేదాంతం, శేషపండితుని కుమారుడును, భద్రగిరీశుని యాస్థాన పండితుడు నగు శ్రీరామశాస్త్రి యుభయుల కీర్తికొఱకును తా రచించిన భద్రాద్రిపురవర్ణనమను కృతి సుసర్ల సత్యనారాయణ మహాశయుని కోరికవలన వారి కిచ్చెను.

త్రిభూతాష్టచంద్రాత్మ కేశాలి వాహే ।
ప్రజోత్పత్తివర్షే తు శ్రావణాభిఖ్యమాసే ।
దశమ్యాం వళక్షేఽర్కివారేర్పితేయం ।
కృతిశ్శ్రీసుతే సత్యనారాయణాయ ॥ 7

తా॥ 1853 శాలివాహనశకమున ప్రజోత్పత్తి శ్రావణశుద్ధ దశమి శనివారమున నిచ్చెను.

యస్యా నాథస్సుసరల కులోద్భూత విద్యాస్వరూప ।
సంపద్యుక్తోఽపి భురపి యువా పత్న్యభావోఽనుకూలః ।
కన్యాధన్యా ఖలు జగతి సా తాత వాచాశ్చ తస్యాః ।
శ్రద్ధాన్యాసీన్మమకృతి సుతా నాయకేనేదృశేన ॥ 8

తా॥ సుసరల కులోత్పన్నుడై, విద్యారూపసంపదాదులుగలిగి, యనుకూలుడగు పడుచుమగడుగల కన్యధన్యగాన, నీ కృతికన్యయు నట్టి పతినూరిమున ధన్యయాయె. దాని గన్నయాతడును ధన్యుడు.

వృతా యతో విప్రవరేణ కన్యకా ।
కృతేః కవిస్సంప్రతి వీతహృద్వ్యథః ।
యథాత్ర సృష్టౌ బహుశో విచారణే ।
సురూపయోస్సంఘటనం హి దుర్లభం ॥ 9

తా॥ తన కృతికన్య విప్రవరునిచే వరింపబడె గాన నిప్పుడీకృతికర్తకు దిగులుదీరెను. ప్రపంచమున మంచి యన్నమునకు మంచి కూర గొరుకుట దుర్లభము గదా?

శ్రీభద్రాచలపురవర్ణనము.

ఇష్టదేవతాప్రార్థన.

వేదాంతోనిలయో బభూవ విదితో యస్యాన్నపూర్ణాప్రియా ।
శ్రీరామేతిచ నామయస్య మధురం యస్తస్య సేవ్యోప్యభూత్ ।
అద్వైతం విదితం యదీయమవనౌ విద్వద్భిరామోదితం ।
సస్యాత్ సంతతమోదితాఖిల బుధః శ్రేయసా యోజితః ॥ 1

తా॥ వేదాంతనిలయుఁడై అన్నపూర్ణాప్రియుఁడై శ్రీరామనామమును చవిజూచుచు, శ్రీరామసేవ్యుఁడై సకల బుధామోదకుఁడై విద్వదామోదితాద్వైతోర్జితుఁడగు నాదేవుఁడు శుభ మొసఁగుఁగాక. (ఇందు వేదాంతం శ్రీరాముఁడని తనపేరును, అన్నపూర్ణయని తనభార్య పేరును, తన మత మద్వైతమనియు శివుఁడును, రాముఁడును, తనకు సేవ్యులనియు, కవి సూచించెను.)

కథాప్రారంభము.

విప్రదంపతుల సంవాదము.

కశ్చిద్విప్రశ్చరిత సుకృతస్తీర్థయాత్రామటిత్వా ।
తత్తద్దేశస్థిత వివిధసత్సేవయా తృప్తచిత్తః ।
పత్న్యాసాకం స్వయమపిమహా తీర్థసేవాంచికీర్షో ।
రప్యభ్యర్ణం శిశుసుత తయాఽగాత్ స్థితాయాః ప్రియాయాః॥ 2

తా॥ పుణ్యాత్ముఁడగు నొకవిప్రుఁడు తీర్థయాత్రలసేవించి తనతోడ రాదలచినను పసిపిల్లల తల్లియగుటచే రాలేక ఇంట నిలచిన తన భార్య వద్దకు మఱలి వచ్చెను.

దృష్ట్వాయాత్రా కృశమతితరాం దూయమానా స్వనాథం ।
ద్వారే సద్యఃకలశసలిలైః క్షాళయిత్వా పవిత్రౌ ।
సత్యఃపాదౌ ధృతపదజలాప్రీతి పూర్వాం గృహాంత ।
ర్నీత్వా భోజ్యైస్త్వరిత విరచితైర్భోజయామాసకాంతా ॥ 3

తా॥ తీర్థోపవాసాదులచే కృశించిన భర్త నాసతి చూచి కృశించినందుకు మనమున వ్యథనొందుచు వాకిటనే పతిపాదముల గడిగి శిరమున ధరించి సంతసమున లోనికిఁ గొనిపోయి త్వరగా వంటచేసి భుజింపచేసెను.

మార్గశ్రాంతం ప్రియమథ సతీ వీజయిత్వాశయానం ।
నిద్రాణేఽస్మిన్ స్వయమపి సుతైర్భోజనం సాచకార ।
సాయంభూయః పతిసుతకృతే పాకవర్గం విధాయ ।
నాథం పుత్రానపి ద్రుతతరంభోజయామాససాధ్వీ ॥ 4

తా॥ మార్గశ్రాంతుడై వచ్చిన పతి భుజించి పరుండగా నిద్రబోవునవరకు విసరి యాసతిసుతులతో సాపడి సాయంకాలమున పెందలకడ వంటచేసి పతిసుతులకు బెట్టెను.

భుక్త్వా శీఘ్రం స్వయమపిసతీ గేహరక్షాం విధాయ ।
శయ్యాగారే లలితలలితే భర్తురంకే నిషణ్ణా ।
యుక్తా చూర్ణం ఛదనకలితం కుర్వతీద్రాగ్విశంతీ ।
భర్తుర్హస్తే మృదుమధురయా ప్రాహకాంతంగిరాసా ॥ 5

తా॥ తానును దిని శీఘ్రముగ నిల్లు చక్కబెట్టుకొని పడకటింటిలో పతివద్ద గూర్చుండి యాకుమడుపులందిచ్చుచు మృదుమధుర వాక్కుల నాసతి యిట్లనె.

నూనం జన్మాంతరసుచరిత్రైః ప్రాప్యతే పుంస్త్వమస్మాత్ ।
కష్టం యుష్మద్విధజననతానాథ యద్యాయమేవం ।
జ్ఞాత్వా తత్త్వం సకలనిగమస్తోమ సారం చరంతి ।
దృష్టాంతార్థం సకలజగతీ తీర్థయాత్రాం మహాత్మన్ ॥ 6

తా॥ నాథా! ఎంతపుణ్యమో చేసినగాని పురుషుడై పుట్టడు. సకలశాస్త్రసారము నెఱిగి లోకదృష్టాంతమునకై మీవలె సకల తీర్థయాత్రల సేవించువారగుటకు ఎంతపుణ్యము చేయవలెనో గదా?

స్త్రీణామూనం పశు జననతో జన్మనూనం యతోనః ।
పుణ్యాం వేదైర్విహితమపి తత్కర్మనో కర్తుమాజ్ఞా ।
తాస్వప్యస్మజ్జనిరతి తరాం శోచనీయా యతో హా ।
తీర్థస్నానాచరణ విరతం నానయాతా భవంతం॥ 7

తా॥ పురుషులకున్నట్లు స్త్రీలకు కరచరణాద్యవయవములన్నియునున్నను వేదోక్తకర్మల జేయుటకు స్త్రీకధికారము లేనందున పశువులకన్న స్త్రీల జన్మ తక్కువదని తలచెదను. అందును తీర్థయాత్రల సేవింపబోవు మీ వెంటనంటియుండని నా జన్మము మరియు శోచనీయము.

ఇత్థం దీనం ద్విజకులవరః శుత్సయంతీం స్వజన్మ ।
న్యాయ్యైర్వాక్యైరపగతశుచం తాం చికీర్షుస్స్వజాయాం ।
ఏవంశాస్త్ర ప్రథితసరణిం వాచమూచే తిరమ్యాం ।
స్మిత్వా పూర్వం యువతి జనతా యోగ్యతాం బోధయిష్యన్ ॥ 8

తా॥ అని తనను గర్హించుకొను ప్రేయసిని న్యాయ్యములగు వాక్యములచే నూరడింపదలచి ముందుగ స్త్రీజన్మమే మంచిదని చెప్పబోవుచున్నందున చిరునవ్వుతో శాస్త్రసమ్మతముగ నిట్లనె.

భ్రామ్యద్భృంభర డింభసన్నిభ లసద్వేణీభరే! మత్ప్రియే! ।
నైవం యద్భవతీ సతీ జనజనిం హీనామలం మన్యసే ।
నూనం తీర్థవిశేషగాహనపరా బ్రూహ్యేషువిచార్యైవమాం ।
చారిత్రం నను గౌరవాస్పదమలం స్త్రీణాంనలింగంకులం ॥ 9

తా॥ ప్రియసీ ! సరిగా విచారింపక స్త్రీజన్మము హీనమనుకొంటివి. తీర్థయాత్రల జేయుకపోతిగదా యను పశ్చాత్తాపముతో నిట్లంటివి గాన నడతచేతనే గొప్పతనముగలుగును. గాని, మగతనమువలన గాని, యాడుది యగుటవలనగాని కులమువలవగాని కాదు.

యచ్చాప్యజ్ఞానహి వేదశాస్త్రవిహితం కర్తుం వధూనామితి ।
బ్రూషే సుందరి సుందరం నహి వచస్తచ్చాపి వక్ష్యేశ్శృణు ।
యాత్యాధ్యం పురుషస్య వేద విహితాచారేణ పుణ్యం మహత్ ।
నారీసాధయతిహ్యవశ్య గృహిణీ కృత్యేన కష్టంవినా ॥ 10

తా॥ ఓ సుందరీ ! స్త్రీలకు వేదోక్త కర్మాధికారము లేదంటివే యదియు సరికాదు. ఏలన? వినుము. పురుషుడు ఆకర్మలజేసి సంపాదించు పుణ్యమును, చేసికొనకతీరని ఇంటిపనుల జేసికొనియే యాడుది సంపాదించును.

సావిత్రీ కిముసప్తతంతు కరణా ద్భర్తారమాపాంతకాత్ ।
నస్త్రీ కిం భువనత్రయా ప్రణమితా సారుంధతీచ్యత్ప్రియే ।
బ్రహ్మాదీన్ శిశుతాం నినాయచనితా త్రేతః కే నవాకర్మణా ।
స్త్రీత్వం తన్నహి నిందనీయ మధవా పుంస్త్వం న పూజాస్పదం ॥

తా॥ సావిత్రి యజ్ఞముజేసియే పతిని యమునివలన విడిపించుకొనెనా ? ముల్లోకములచే నమస్కరింపబడు నరుంధతి స్త్రీ కాదా ? అనసూయ ఏమితపముజేసి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల పసిపిల్లలజేయ గలిగెను ? కాన నాడుది తక్కువదియు కాదు. మగవాని ఎక్కువము లేదు.

పుంభిః కృచ్ఛ్రపరాకసాంతపనస చ్చాంద్రాయణాద్యైః ప్రియే ।
ప్రాణాయామ ముఖైస్సమాధి సహితై రష్టాంగయోగైరపి ।
కృచ్ఛ్రేణార్జిత పుణ్యసంచయ మమూః కష్టం వినైవస్త్రియః ।
స్వాత్మాపత్యకృతేకృతే నలఘు నాపాకాది నాంచంతితత్ । 12

తా॥ కృచ్ఛచాంద్రాయణాది వ్రతములచే కష్టపడి మగవాడు గడించు పుణ్యమును, స్త్రీ తనకును పిల్లలకును కావలసి చేసుకొను గృహకృత్యములతో సులభముగనే పొందును.

యస్మాత్త్వం గృహిణీతతః పురుష వత్త్యక్తుం నయుక్తంగృహం।
తేత్రస్మాదను యానమప్యతితరాం దోషాయముగ్ధేమమ।
బాలాపత్యతయాత్వ మ్నత్రసదనేస్థిత్వాతిథీన్ కుర్వతీ।
ప్రీతాన్మత్కృత పుణ్యకర్మణి ఫలం నూనం తదప్యర్హసి॥ 13

తా॥ మఱియు నాతోడఁగానందున నీవు వ్యర్థురాలననుకొంటివి. అదియును పొరపాటే. ఏలన? నీవు గృహిణివి. (అనగా నిల్లుకలదానవు) కాన మగవానివలె నిల్లు వదలగూడదు. కాన నీవు నాతో వచ్చినను తప్పే ఇంట నున్నందుననే విశేషము కలదు. పసిపిల్లతల్లివైనందున నీ వింటనుండి యతిథుల బూజించుచు పుణ్యము సంపాదించి నే జేసిన తీర్థయాత్రవలన గలిగిన పుణ్యమును సైతము పంచికొంటివి.

ఏవం భర్త్రాఽఽశ్వాసితా సాహ భూయః।
స్వామిన్ క్షేత్రం కీదృశం నామతీర్థం।
యస్మాల్లోకే తీర్థయాత్రేతివార్తా।
భూయోలబ్ధాక్షేత్ర యాత్రేతినోవై॥ 14

తా॥ అని పతి యూరడింప నా సతి మరల ప్రాణనాథా! తీర్థయాత్ర యన్నందున జ్ఞాపకము వచ్చినది. తీర్థమన నేమి? క్షేత్ర మన నేమి? తీర్థయాత్ర యందురు కాని క్షేత్రయాత్ర యనరు. అని యడిగెను.

శుంభత్కుంభపయోధరే ప్రియతమే యత్తోన్ను యోగస్తవే।
త్వత్స్తోక ప్రియభాషణై రతితరాం సంశ్లాఘయన్నభ్యసురః।
తామాహప్రియభాషిణీం ప్రియతమాం క్షేత్రం విదుర్భూతలం।
తత్తత్కారణ తస్స్వయాం భగవతోఽచాన్ విగ్రహాస్యాస్పదం॥ 1

తా॥ అని యడిగిన తన సతిని బాగుబాగని కొనియాడుచు నా విప్రు డిట్లనె. ఓ ప్రేయసీ! ఒక్కొక కారణమున భగవంతుడు స్వయముగ నర్చావిగ్రహ రూపమున నుద్భవించిన భూమి క్షేత్రము.

తీర్థం పుణ్యనదీమయంసు నయనే । యత్రావగాహ్యాన్వహం
సిద్ధాగౌతమ కుంభసంభవముఖా । స్తేపుస్తపో దుర్లభం
తీర్థం క్షేత్రముభే భవంతిభవహాః । కాశీ గయాద్యాశ్శుభే
శ్రీభద్రాచల రంగమందిరముఖాః । ప్రత్యానవీనా అపి ॥ 16

తా॥ పుణ్యాత్ములగు గౌతమాదు లేనదులయందు ప్రతిదినమును స్నానమాడి పరమ దుర్లభమగు తపము నొనరించిరో యానదులు తీర్థములు. మఱియు కాశీ గయా ప్రయాగాదులును భద్రాచల శ్రీరంగాదులును తీర్థములును క్షేత్రములును నగును.

ఇత్యాకర్ణ్య వచః ప్రమోదకలితా । పత్యుస్సతీసాబ్రవీత్
శ్రీభద్రాచలనామతః పులకితా । కోయంతు భద్రాచలః
నాయం క్వాపి శిలోచ్చయేషు విదితో । నోవా పురాణాదికే
సోయం నామకథం ప్రసిద్ధిమగమత్ । క్షేత్రైః ప్రసిద్ధైస్సమం ॥ 17

తా॥ అని పతి యన భద్రాచల మనగనే యొడలు పులకరింప నా సతి నాథా! భద్రాచల మనగ నేది? ఇది పురాణములలో గాని కులపర్వతములలో గాని ప్రసిద్ధము కాదే? ఎక్కడ నూరును పేరును లేని యిది కాశీ గయాదులతో నెట్లు సమమంటిరి?

తామాహార్థబుధేంద్రనందిత మహాపాండిత్యభాగ్యాసురః ।
భద్రాచలవర్ణనేన మహితాం వాంఛంచికీర్షుస్స్వకాం ।
ముగ్ధే దుగ్ధపయోధి నందనసుఖి ప్రీతోస్మితే పృచ్ఛయా ।
సీతాలక్ష్మణరామ సంశ్రయగిరేః శోభాస్స్మృతే ర్మాలయా॥ 18

తా॥ అని యడుగ నో సుందరీ! నీ వడిగినందున సీతారామలక్ష్మణుల నివాసమగు భద్రగిరి యంద మంతయు జ్ఞాపకము వచ్చినది. మేలు!

మేలు ! నీ వడిగినది బాగున్నది. భద్రాచలమును వర్ణించి నావా క్కును పవిత్రముగ జేసికొనెద.

అభినంద్యేత్థమార్యోఽసౌ । జగాద స్వప్రియాంప్రతి
సంస్మృత్యపూర్ణంచిత్తేన । భద్రాద్రి జననాదికం ॥ 19

తా॥ అని కొనియాడి యావిప్రుడు భద్రాద్రి పుట్టుక మొదలగు దాని నంతను జ్ఞాపకముచేసికొని యిట్లనెను.

—♦ బ్రహ్మాండపురాణమునందలి భద్రాద్రి పుట్టుక. ♦—

శ్రీమద్బింబఫలాధరే శృణుపురా । వృత్తాంచగాథాం ప్రియే
సీతాలక్ష్మణ సంయుతో రఘుపతిః, కుర్వన్ విహారం వనే
కస్మింశ్చిద్విపులేఽశయిష్టదయితా । యుక్తశ్శిలాయాస్తలే
తుష్టఃప్రాహతదా భవిష్యసిశిలే । మద్భక్తవర్యస్త్వితి॥ 20

తా॥ ప్రియసీ! ఒకగాథను చెప్పెద వినుము. సీతాలక్ష్మణసం యుతుడై రాముడు వనవాసముచేయునపు డొక రాతిపై దయితతో శయనించి సుఖించి యాశిలపై యనుగ్రహముగలిగి, ఓశిలా! నీవు నాకు పరమభక్తుడవగుదువని యనెను.

మేరుస్స్వప్రియయాసమం కమలజం ! తప్త్వాతిఘోరం తపః
తస్మాత్ప్రాప నరం కులస్యతిలకం । శ్రీరామభక్తం సుతం
పశ్చాత్ప్రాపి శిలా జజానతనయ । శ్శ్రీమేరు దేవ్యాంమహాన్
సోఽయం భద్రగిరిర్బభూవ పరమో । భక్తశ్చజాతిస్మరః ॥ 21

తా॥ మేరువు తనదేవితో బ్రహ్మనుగురించి యంతకుముందే ఘోరతపమాచరించి ప్రత్యక్షమైన యాదేవునివలన శ్రీరామభక్తుడగు సుతుని వరముగా బడసెను. శ్రీరామునిచే ననుగ్రహింపబడిన శిలయే మేరుసుతుడై పుట్టెను. వాడే భద్రుడు. పరమభక్తుడును, పూర్వజన్మ స్మృతిగలవాడును.

యతో ధాతా మేరోర్వరమదిశదాదౌ రఘుపతి ।
యతో భక్తస్సుప్తస్త్వమయి భవితేత్యాహపరతః ।
తతో భద్రిశ్శ్వద్రిఘుతిలక భక్తస్సదశనే ।
బభూవా బాల్యాదప్యతిగురు తపస్సక్తహృదయః ॥ 22

తా॥ మొదట మేరువునకు బ్రహ్మ యిచ్చినవరము వలనను, తర్వాత రాములవారు శిలను నీవు నాకు భక్తుడవగుదువని యనుగ్రహించినందునను ఆశిలయే భద్రుడై పుట్టి భక్తుడై బాల్యమునుండియు తపమునే జేయుచుండె.

అణౌ చిత్తేఽశక్తస్సకలజగతీభారసహిత ।
శ్చిరంస్థాతుం విష్ణుర్బహిరివగతస్త్వప్యురతః ।
స్థితః పప్రచ్ఛాయుం వరయవరమిత్యాం బుజకరే ।
సచాప్యాహస్వామిన్ మమ శిరసితిష్ఠేతి ముదితః ॥ 23

తా॥ అణుపరిమాణమగు భద్రుని చిత్తమున సకల జగముల భారముతో చిరకాలము నిలువలేక వెలుపలికివచ్చెనో యనుకొనునటుల శ్రీహరి యాతనియెదుట నిలచి నీకేమికావలెనని యడుగ సంతసమున నాతడు నీవు నాశిరమున నివసింపుమని కోరెను.

తథేత్యంతర్థానం గతవతి విభౌ భద్రశిఖరీ ।
ససీతాసౌమిత్రిం దశరథసుతం స్వస్యహృదయే ।
తపస్తేపేఘోరం చిరమథహరిర్విస్మృతివరః ।
కదాచిత్తత్స్మృత్వా సరభసమగాత్తస్యనికటం ॥ 24

తా॥ అట్లే యని హరి యంతర్థానమాయెను. భద్రుడు పూర్వస్మృతి కలవాడు గాన మునుపు తాజూచిన సీతాలక్ష్మణ సహితుడగు రాముని మనమున నిలిపి మఱల తపముజేయ నారంభించెను. హరియు నతనికిచ్చిన వరమును మఱచిపోయి యొకప్పుడు జ్ఞాపకము రాగా నతిత్వరతో వైకుంఠమునుండి భద్రునివద్దకు వచ్చెను.

త్వరావశాచ్ఛంఖమ సవ్యహస్తే । చక్రంచసవ్యే సదధారశౌరిః
ధనుశ్శరౌ చాప్యపరేచహస్త। యుగ్మేఽద్యచాస్తామత ఏవతస్య ॥ 25

తా॥ శ్రీహరి త్వరపడి వచ్చునపుడు శంఖమును కుడిచేతను, చక్రము నెడమచేతను, శరచాపముల నితరహస్తయుగమునను ధరించెను. గాన నవి యట్లే యిప్పటికిని భద్రాద్రిరాముని హస్తములందున్నవి.

భద్రాద్రివాంఛా పరిపూరణాయ । యాతీతివిజ్ఞాయచ లోకమాతా
సీతాన్వగచ్ఛత్త్వరయాస్వనాథం । శేషోన్వగా ల్లక్ష్మణరూపధారీ ॥ 26

తా॥ భద్రుని కోరిక దీర్చుటకు స్వామి వేంచేయుచున్నారని తెలిసికొని శ్రీమహాలక్ష్మి సీతయై వెంటనే వచ్చెను. శేషుడును మఱల లక్ష్మణరూపధారియై వారివెంట వచ్చెను.

దండకా కాననే గౌతమీ పార్శ్వతటే ।
భద్రమూర్ధ్న్యాస్థితస్తేన సీతాపతిః ।
సింధుర్యుక్తో లక్ష్మణేనాన్వితః ।
స్సీతయాభూతలే క్వాపినాసౌ తథా ॥ 27

తా॥ ఆకారణమున సీతాపతి, గౌతమీపార్శ్వతటమున, దండకారణ్యమున, భద్రునిశిరమున చతుర్బాహుయుక్తుడై సీతా లక్ష్మణ సహితుడై యుండెను. మఱెక్కడను చతుర్బాహువగు రాముడు లేడు.

దేవతారాధితో భద్రమూర్ధాతలే ।
రాఘవోఽనేకవర్షాణ్యనానేకలౌ ।
పోకలాఖ్యే కులేజాతయా భక్తయా ।
తాళనైవేద్యమాత్రేణ చారాధితః ॥ 28

తా॥ అప్పటినుండియు భద్రగిరిపై వేంచేసియున్న రాములు దేవతలచే చిరకాల మారాధింపబడి కలియుగమున ననేకయేండ్లు గడ

చినపిమ్మట పోకల దమ్మక్క యను భక్తురాలు కాటిపండు నివేదింప దిని తృప్తుడై యుండెను.

కులశిఖరిగణే సౌభద్రిశైలో నగణ్య।
స్తదపి పరమభక్తై ష్షూన్నతం స్థానమాప।
తదను యవనరాజప్రాదినిష్యం దధానో।
వ్యరచయదను శైలం పట్టణం గోపనాఖ్యః॥ 29

తా॥ కాంతా! నీవన్నట్టి భద్రుడు కులపర్వతములలోనివాడు కాకున్నను పరమభక్తులలో నగ్రగణ్యుడు. పిదప గోల్కొండనవాబు రాజ్యమున తహశ్శీల్దారుగానున్న కంచర్ల గోపన్న భద్రగిరి చుట్టును నూరు కట్టించెను.

శ్రీమద్భద్రాచల పురవరం వర్ణయిష్యామి కాంతే।
రమ్యాం పుణ్యాం రఘుపతిపదైరంకితం పర్వతంచ।
చైత్రేసేతుం హిమగిరి మభివ్యాప్య యేసంతి దేశాః।
తేభ్యస్సర్వేజని సఫలతా మేత్యయాత్రాపయంతి॥ 30

తా॥ ఆసేతుసీతాచలమున నున్న దేశములనుండి చైత్రమాసమున నే భద్రగిరి యాత్రచేసి జనులు జన్మమును సఫలముచేసికొందురో రఘుపతిపదాంకితమగు నాపర్వతమునుపురమును వర్ణించెదనువినుము.

—♦ పురవర్ణన. ♦—

గోదావరీపహతియస్య పురస్యపశ్చా।
దారాచ్చ పుణ్యసలిలాదిశి దక్షిణస్యాం।
శ్రీరామచంద్ర పరిపాలనభాగ్యశాలి।
భద్రాద్రినామనగరం భువిభాతి రమ్యం॥ 31

తా॥ ఏయూరికి పడమటను దక్షిణమునను దగ్గరగా గోదావరి యను పుణ్యనది ప్రవహించునో, యెచ్చట శ్రీరామచంద్రుడుప్రభువో యాపురమే భద్రగిరియని లోకమున ప్రసిద్ధి.

—♦ తాత గుడి. ♦—

మాహేంద్ర్యాందిశి భద్రిశైలనగరే । గోవిందరాజాలయో
మర్త్యానామఘునాశనం విరచయన్ । జాగర్తిపశ్చాన్ముఖః
యస్మిన్ దక్షిణనాయకో విజయతే । గోవిందరాజోయుతః
శ్రీదేవ్యాచభువాచ పుష్పధనుషం । సంతర్పయన్ సంతతం॥ 32

తా॥ భద్రాచలపురమున తూర్పుదిశను గోవిందరాజాలయము పడమరముఖముగా నున్నది. దక్షిణ నాయకుండగు గోవిందరాజులు అందు శ్రీదేవితోడను, భూదేవితోడను సుఖముగ నుండును.

తస్మిన్నుత్సవవాసరేషు సతతం శ్రీరామచంద్రప్రభుః ।
సీతాలక్ష్మణసంయుతో విహరణం కుర్వన్నస్తు విశ్రాంతయే ।
స్థిత్వాభక్తవిగీతమాత్మచరితం గోవిందరాజాలయే ।
శ్రుత్వాతాళమృదంగనృత్యసహితం యాత్యేవ పశ్చాత్తతః ॥ 33

తా॥ ఉత్సవములయందు రామచంద్రుడు దూరేగుచు సీతాలక్ష్మణులతో నా గోవిందరాజాలయమున కొంచెము శ్రమదీర్చుకొనుటకు నిలచి సంగీతాదుల చిత్తగించి పడమటికి తిరిగిపోవును.

గోవిందరాజాలయపార్శ్వభాగే । రథస్యశాలా స్తవిభోర్వశాలా
ఆస్తే రథశ్చిత్రశతైస్సమేత । స్తత్రోజ్వలన్ రామ విభోర్వశాలః ॥ 34

తా॥ గోవిందరాజాలయమునకు ప్రక్కనే గొప్ప రథశాలయున్నది. అందు నానాచిత్రములతో బ్రకాశించు శ్రీరాములవారిరథముండును.

—♦ సూర్యవీధి. ♦—

గోదావర్యాస్తట భువమభివ్యాప్య గోవిందరాజ ।
ప్రాసాదాంతా విపులలలితా సూర్యవీధిచకాస్తి।
తస్యామేవాలయతతిరభూద్వైష్ణవ బ్రాహ్మణానాం ।
యస్యాద్వారా ణ్యుదరయుతా న్యూర్ధ్వపుండ్రాంకితాని॥ 35

తా॥ గోదావరి మొదలు గోవిందరాజాలయమువరకును వీధి యుండును. అందే వైష్ణవ బ్రాహ్మణుల యిండ్లుండును. వాని వాకిళ్ళ శంఖచక్రోర్ధ్వపుండ్రములు బ్రకాశించును.

తస్యాంపార్శ్వే దక్షిణే రామతుష్ట్యై ।
భక్త్యాయుక్తో మండపం నిర్మమేయ ।
విప్రః కశ్చిచ్ఛ్రాంతి శాంతించికీర్షుః ।
శ్రీరామస్య ప్రీతిదేషూత్సవేషు ॥ 36

తా॥ ఆ సూర్యవీధియందు దక్షిణ పార్శ్వమున నొక విప్రుడు శ్రీరామప్రీతికై యొక మంటపమును గట్టించెను.

సురభీకురుతే సుమోచ్చయ । స్సతతం మండప మగ్రవర్తినః
కరవీరయుగస్యతత్ర తత్ । క్షితిజాజానిరుపేత్యతిష్ఠతి ॥ 37

తా॥ ఆమండపముముందర రెండు గన్నేరుచెట్లు గలవు. వాని పూలచే గుమగుమలాడుటచే కాబోలు ప్రతియుత్సవమున నా మండపమున రాములు కొంచెము సేపు వేంచేసి పోవుచుండును.

తస్మాత్పశ్చాద్రాజసౌధాని రాజ్ఞః ।
కార్యవ్రాతస్థానమాస్తే విశాలం ।
సీతాజానేః పాఠశాలాస్తి పశ్చా ।
ద్యస్యాం బాలాః కావ్యపాఠాన్పఠంతి ॥ 38

తా॥ ఆమండపమునకు పడమరగా నుత్తర శ్రేణిలో రాజావారి మేడలును కచేరియు గలవు. పిమ్మట సీతారామచంద్ర ప్రభువువారి సంస్కృత పాఠశాల కలదు. బాలురందు కావ్యములు జదువుదురు.

—♦ రామదాసుగారు గట్టించిన దేవాలయము. ♦—

పశ్చాద్రాజతిభద్రశైల శిఖరాలంకారకారిప్రభ ।
ప్రాకారప్రవరాంతరేతి విపుల శ్రీరామచంద్రప్రభోః ।

ప్రాసాదః కనకాచలం పరిహసన్ హేమప్రభామండలైః ।
చక్రం దేవవినిర్మితం యదుపరి ప్రత్నైః ప్రతిష్ఠాపితం ॥ 39

తా॥ సంస్కృత పాఠశాలకు పడమరగా భద్రగిరి శిఖరాలంకారమగు ప్రాకారములోపల బంగరు కాంతులతో కనకాచలమును పరిహసింపు శ్రీరామచంద్రుల కోవెల కలదు. దానిపైని ప్రతిష్ఠించిన చక్రము దేవనిర్మితము.

గోదావర్యాః ప్రవిత లగతం చక్రమానీయతూర్ణం ।
ప్రాసాదాగ్రేమమవిధియుతం స్థాపయేరిత్యుదర్క్యా ।
స్వప్నే గోపాహ్వయమథతథాప్రాతరన్విష్య తేన ।
ప్రాప్తే చక్రే దశరథసుతః స్థాపయామాసశృంగే ॥ 40

తా॥ కంచర్ల గోపన్న గుడి కట్టించునపుడు శిఖరప్రతిష్ఠకై చక్రము నెన్నిసార్లు చేయించినను విరిగిపోయెనట. అంత నాతడు విచారముతోపరుండ స్వప్నమున రాములు దర్శనమిచ్చి గోదావరిలో నాపసానిమడుగున చక్రమున్నది. దానిదెచ్చి ప్రతిష్ఠింపుము విచారపడకుమని చెప్పగా, నాభక్తు డట్లే యుదయమున చేపలవలలతో మడుగున వెదకింప నందు చక్రము దొరకెను. దానిం దెచ్చి యాతడు ప్రతిష్ఠించినందున నది రాముడే చేయించుకొన్నదాయెను.

యః కంచర్లకులోద్భవేన యవనక్షోణీశ రిక్తవ్యయం ।
కృత్వా గోపనమంత్రిణా విరచితః క్రీతః పునస్తద్ధనం ।
దత్వాలక్షహిరణ్యమట్కకలితం తానీష నామ్నావిభోః ।
శ్రీరామేణ సలక్ష్మణేన దయయాదాసస్య మోక్షేచ్ఛునా ॥ 41

తా॥ కంచర్ల గోపన్న తానీషా ధనముతో నా దేవాలయము గట్టించెను ఆతురక తెలిసికొని రామదాసును ఖైదుచేసెను. రాములవారు లక్ష్మణస్వామితో కలసి గోల్కొండకుపోయి యారులక్షలవరాలు తానీషకిచ్చి దయతోదాసునివిడిపించెను. కాన నది రాముడుకొన్న దే.

సూర్యత్విడ్వికస సత్పయోజముకుళప్రాంతోద్భ్రమద్భృంగభర ।
స్తోమోద్ధూతసరోజధూళికలితో గోదావరీ మారుతః ।
ప్రత్యూషసా వాతి భద్రవాద్యనిచయోన్నిద్రస్య సీతాపతేః ।
సేవార్థై మనుసంచరత్యనుదినం రామాలయస్యాంగణే ॥ 42

తా॥ ప్రాతఃకాలమున మంగళవాద్యములతో నిద్రమేల్కొనిన శ్రీరామచంద్రుల సేవకై వాయుదేవుడు సూర్యకాంతిచే వికసించు తామర మొగ్గలలోనుండి వెడలుచున్న తుమ్మెదలచే నెగరగొట్టబడిన పుష్పాసిని గలుపుకొని గోదావరీనదినుండి వచ్చి యనుదినమును రామాలయపు ముంగిటిని కాచుకొని యుండును.

—♦ మొదటి ప్రాకారము. ♦—

ప్రాకారే ప్రథమే విభాతి విబుధారాధ్యస్య రామప్రభోః ।
ఆదాయవ్యయకార్యసద్మవిపులం శ్రీచిత్రకూటాహ్వయం ।
సౌధం దర్పణపుంజరంజితమహత్కుడ్యంచ చిత్రాన్వితం ।
ఆస్తే భార్గవవాసరేత్ర చలతి శ్రీమత్ప్రభోత్సవః ॥ 43

తా॥ రామాలయ ప్రథమప్రాకారమున శ్రీహరి చిత్రకూటమను పెద్దకచేరీ గలదు. నానాచిత్రాలంకృతమగు నద్దాల మహాలును గలదు. అందు శుక్రవారమున ప్రభూత్సవము జరుగును.

యస్మిన్ ద్వితీయే మణి రమ్యభామే ।
సీతాసతీ లక్ష్మణ పూర్వజాతౌ ।
ఆర్ద్రాక్షతారోపణ మన్వభూతాం ।
పూర్వం స్థితోఽత్రాపిచ మండపోగ్ర్యః ॥ 44

తా॥ మఱియు రెండంతస్థులుగల మణిరమ్యమగు నొకమండపమా చిత్రకూటమున కెదురుగ నున్నది. దాని రెండవ యంతస్థున పూర్వము సీతారాములకు తలబ్రాలు పోయువారు.

కిం చాన్య గృహామ స్థితస్యనికటే భోగార్థకై స్స్వామినః ।
పూర్ణం వస్తుభిరాజ్యతండులగుడా ద్యైర్ధాన్యపాకాలయో ।
దీయం తేఽత్రనియుక్తసేవక జనైశ్శశ్వన్నిరీక్షాపరైః ।
సేవార్థాయసము పేయుషాం ప్రతిదినం శ్రీరామచంద్రప్రభోః ॥ 45

తా॥ ఆ మండపముప్రక్కనే స్వామివారి భోగములకై నిలవ చేసిన యాజ్యతండుల గుడాదులతో నిండినకొట్టు గలదు. నౌకరులు రాముల సేవకై వచ్చువారిని సక్కడనేయుండి రక్షించుచు నవసరములగు సరకుల పాకాలయమున నొప్పగింతురు.

తస్య ప్రాంతే లలిత భగవత్కృష్ణలీలా వినోద ।
స్థానం ప్రాంశ్వాయస దృఢచతుస్తంభ గంభీరశోభం ।
యస్మిన్ కృష్ణాకృతి ధృతిరతః క్రీడితం గోపబాలైః ।
శిక్యాకృష్టిం నభసికురుతే రామచంద్ర స్సలీలం ॥ 46

తా॥ ఆ కొట్టుప్రక్కనే కృష్ణాష్టమి దినమున కృష్ణావతారముతో స్వామి యుట్టిగొట్టుటకై పొడవులగు నినుపస్తంభములపై సమర్పబడిన యొక రేకులపాక గలదు.

తస్యాః ప్రాంతే మండపే రామచంద్ర ।
స్తార్క్ష్యారూఢో యాతిపీథ్యాం విహర్తుం ।
హస్త్యారూఢాస్పృశ్య శాఖాగ్రభాగం ।
సింహద్వారంత స్యపార్శ్వే చకాస్తి ॥ 47

తా॥ ఆయుట్లపాక తర్వాతనున్న మండపమున స్వామి గరుడారూఢుడై యూరేగబోవును. ఏనుగుపైనెక్కి నిలచినను మనుష్యునకందని యుత్తరాశిగల సింహద్వారమా ప్రక్కనేకలదు.

రామానుజపదపూర్వక మనులంకిలకూటమత్రభాతివిభోః ।
అతిరుచ్యభక్ష్యభోజ్యప్రకర పాకాశ్రయమతులం ॥ 48

తా॥ సింహద్వారమునకు నానుకొని తూర్పున రామానుకూట ముందు. అందు స్వామికి ~~భోగ~~ భోగమున నుపయోగింపబడు నానా విధ భక్ష్యభోజ్యములును పచనము చేయబడును.

కాశీనాథకులోద్భవో ఘనమతిర్నాగేశ్వరాఖ్యో ద్విజః ।
శైవో భద్రగిరీంద్రదేవనిలయే చేశాలయేప్యన్వహం ।
విద్యుద్దీపసమర్పణాయ ఘటితం యంత్రం దదౌ శాశ్వతం ।
తద్యంత్రం ఘటితం పురోముకుర సత్సౌధస్య సీతాపతేః ॥ 49

తా॥ కాశీనాథుని నాగేశ్వరరావను నొక శైవబ్రాహ్మణుడు రామాలయమునను, నీశ్వరాలయమునను మెరుపుదీపముల బెట్టుటకై యేర్పడిన యొక యంత్రమును శాశ్వతముగ నిచ్చెను. ఆయంత్ర మద్దాలమహాలున కెదురుగ నమర్చబడినది.

ముకురనికరరాజత్సౌధరాజాగ్రభాగే ।
పలిలసతి విచిత్రం విద్యుతాం దీపయంత్రం ।
పరిపతతిపయోధౌ వుష్ణరశ్మావపస్త్రిం ।
జనయతి హిమరశ్మీన్ రామదేవాలయేతత్ ॥ 50

తా॥ అద్దాలమేడ కెదురుగనున్న యీ విద్యుద్దీపయంత్రము బలు చిత్రమైనది. ఏమన:—ప్రతిదినమునను నొక యుష్ణకిరణుడు సముద్రమున బడనిది యనేకుల శీతకిరణుల రామదేవాలయమున గనుచుండును.

విద్యుద్యంత్రగృహస్య దర్పణలసత్సౌధస్య చాభ్యంతరే ।
గిర్యారోహణకారణాయ రచితస్సోపానమార్గస్థితిః ।
శ్రీరామప్రభురుత్సవేషు సతతం యస్మాత్త్వారోహతి ।
ద్వారాద్రిత్రిమయాదుపేత్య నిలయాత్కర్తుం విహారం పురే॥ 51

తా॥ ఆమెరుపుదీపముల యంత్రశాలకును నద్దాలమహాలునకును నడుమ గుట్టపైకెక్కుటకై సోపానమార్గమును రచించిరి. ఉత్స

వసులయం దూరేగుటకై స్వామి దేవళమునుండి బయలుదేరి యుత్తర ద్వారమువద్దనున్న యాసోపానములమీదినుండి దిగి యూరనూరేగును.

చిత్రకూటస్య పార్శ్వేఽస్తి । సాలస్య ప్రథమస్యచ
ద్వారం ద్వితీయ యస్యాంతే । రాజత్యాపణమండలీ ॥ 52

తా॥ చిత్రకూటము ప్రక్కనే మొదటి ప్రాకారముయొక్క ద్వితీయద్వారము కలదు. దానిసమీపమున నాగళ్లవీధి యున్నది.

—♦ ద్వితీయప్రాకారము. ♦—

ప్రాకారేచ ద్వితీయె పవనదిశిసమాటీకతే యాగశాలా ।
యాగాలయస్యాం పవిత్రోత్సవముఖవిదితాః పాంచరాత్రైః క్రియంతే ।
యస్యా ఏవాగ్రభూమ్యామభవదితిపురాచక్షతే పూర్వవిజ్ఞాః ।
సీతారామాక్షతారోపణమితినగరీవాసినో వృద్ధవిప్రాః ॥ 53

తా॥ రెండవప్రాకారమున వాయవ్యదిశను యాగశాల కలదు. దానిపైనున్న మండపమున రామదాసుకాలమున రాముల తలబ్రాలు పోయువారని యాయూరి వృద్ధవిప్రులందురు. యాగశాలయందు పాంచరాత్రులు పవిత్రోత్సవాములు జరుపుదురు.

పరితస్సుపరీతపుష్ప వృక్షః । క్రతుకాలేస్థితయేఽత్రవాహనాంతుః
ప్రచకాస్తిహి మండపః పురాణో । భగవద్భక్తవినిర్మితో విశాలః ॥ 54

తా॥ యాగకాలమున స్వామి వేంచేయుటకై శాల కెదురుగ భక్తులుగట్టించిన పెద్ద మండపము కలదు. దానిచుట్టును సువాసనగల పూలచెట్లుండును.

—♦ రామదాసుగారు కట్టించిన గోపురము. ♦—

దూరాదాలోక్య భద్రాచలశిఖరగతం గోపురం రామచంద్ర ।
ప్రాసాదాగ్రేఽభ్రగంగాపరిపతనదియం ప్రాప్యచాత్యచ్ఛకారితి ।

గంగాస్తోత్రైః ప్రివృతాః ప్రథమమథవిమృశ్యాధికం లజ్జమానాః।
భక్తా[illegible] రామదాసప్రచిత గురుయశోరాశిముచ్చైస్తృణంతి॥ 55

తా॥ కళ్యాణోత్సవమునకు వచ్చు భక్తులు దూరమునుండి రాములవారి గోపురమును జూచి మొదట ఆకాశమునుండి గంగ వచ్చుచున్నదనుకొని గంగాస్తోత్రముజేసి దగ్గరకు రానురాను విమర్శించి గోపురమని తెలిసికొని మిక్కిలి లజ్జించుచు రామదాసుగారి యశోరాశియని మిక్కిలి కొనియాడుదురు.

కైలాసాచలకాంతకాంతికలితం భౌమైరనేకైర్వృతం।
హేమాకారకిరీటతుల్యకలశాన్ మూర్ధ్నా దధానం శుకైః।
శశ్వత్తారకమంత్రరాజపఠనాత్కోలాహలం కుర్వతః।
పాపవ్యూహహరంచ గోపురమిదం దృష్ట్వాతుకస్తృప్యతి॥ 56

తా॥ కైలాసమువంటి తెల్లని కాంతితోడను, అనేకములగు సంతస్థులతోడను, బంగరుకిరీటములవంటి కలశములతోడను, ఎడతెగక తారకమంత్రపారాయణ జేయుచున్న చిలుకలతోడను ప్రకాశించు నీ గోపురమును జూచిన నెవరికి తనివితీరును?

విద్యుద్దీపప్రకరమహసాదీప్యమానం నిశాయాం।
రత్నస్తోమద్యుతి సమలసత్కంఠపారావతానాం।
వాసస్థానం సమధిగతసత్పుత్రికారూపభాగ్భిః।
వ్యాసప్రఖ్యైర్మునిభిరమలైర్భాసురం గోపురంతత్॥ 57

తా॥ రాత్రియందు మెరుపుదీపములచే ప్రకాశించుచు నానా రత్నముల కాంతులవంటి కంఠకాంతులుగల పావురములకును బొమ్మల రూపముతో వచ్చియున్న వ్యాసాదిమహర్షులకును నాశ్రయమగు నా గోపుర మెంత యింపుగనో యుండును.

చరీకరీతి గోపురం సరీసరజ్జనవ్రజం।
ప్రమోదవారిరాశిమజ్జనేనతృప్తమానసం।

యద్దీయదర్శనేన పూర్వజన్మపాపసంచయో ।
నశ్యతీత్య శేషమాహూలతిర్భ వేదపూర్వపావకే । 58

తా॥ ఏగోపురమును జూచినమాత్రమున నే పూర్వజన్మకృతపాపములన్నియు భస్మమగునో యాభద్రాద్రిగోపురము కన్నుల పండువుగా గనబడుచుండును.

చత్వారి పంచాపిషడాననాని । సహస్రవక్త్రాణ్యథవాపిలబ్ధ్వా ।
తద్గోపురస్యాఖిలవర్ణనాయ । నేశామనుష్యాః కిము తాల్పపుణ్యాః ॥ 59

తా॥ నాలుగు, అయిదు, ఆరు, వేయియేసి నోళ్లుగల దేవతలైన నాగోపురమునంతయు వర్ణింపలేనప్పుడల్పపుణ్యులగు మానవులచేత నేమియగును.

సహస్రనేత్రైస్సతతం విలోక్య । సహస్రవక్త్రైరపి వర్ణయిత్వా ।
స్వర్గేశ్వరోవా భుజగేశ్వరోవా । యద్గోపురం నాభవతాంహితృప్తౌ॥60

తా॥ ఆగోపురమును ఇంద్రుడు వేయికన్నులతో నెల్లపుడు చూచియు శేషుడు వేయినోళ్ల బొగడియు తృప్తిజెందనేలేదు.

కైలాసశైలః కిముగోత్రరాజః । ఉతాథవాశైలసుతాధవస్య ।
భద్రాద్రిరామాలయ సన్నికర్షే।ప్రాయస్త్విదం గోపురమేవనూనం॥61

తా॥ భద్రాద్రిరామాలయమువద్ద నిది కైలాసమా లేక యీశ్వరుని యెద్దా? యని కొందరు సందేహపడి యవి రెండును నిట నేలయుండును? బహుశః యిది గోపురమే యైయుండుననుకొందురు.

ఉక్షైనసాకాదయమీశ్వరస్య । శ్రీరామసేవార్థముపాగతస్య ।
యతోస్య శృంగాగ్రతలే భాతిహ్యుత్ఖాతలగ్నాకిలమేఘమృత్స్నా॥ 62

తా॥ మఱికొందరు ఇది శ్రీరాముల సేవింపవచ్చిన యీశ్వరుని నందివాహనమే దాని శృంగాగ్రముల నదికుమ్మిన మేఘమృత్తికకూడనున్నది యందురు.

వింధ్యం పూర్వ్వ వర్ధమానం కదాచి ।
కుంభోద్భూతో వారయామాస మానీ ।
కైలాసాద్రిం వర్ధమానం త్విదానీం ।
కోవా కుర్యాద్భ్రష్టవేగం పృథివ్యాం ॥ 63

తా॥ ఇంకను కొందరు దూరమునుండి యీగోపురమును జూచి పూర్వమొకప్పుడు ఇట్లే యెదిగిన వింధ్యపర్వతమును తన శిష్యుడుగాన మహానుభావుడగు నగస్త్యమహాముని వంచి లోకోపకారము చేసెను. ఇప్పుడీ కైలాస మెదుగుచున్నదే లోకమున దీని నెవ్వరు మాన్పగలరని దిగులుపడుదురు.

కళ్యాణోత్సవమండనాయ సుధయా లిప్తంతు యద్గోపురం ।
కైలాసం పరివర్ధమానశిఖరం వింధ్యాద్రివత్కేనచిత్ ।
మత్వా రాత్రిదినేశ్వరౌ పురహరం సంప్రార్థయేతేఽధునా ।
కైలాసాచలవారణం కురువిభో పాహీతి విశ్వేశ్వరం ॥ 64

తా॥ పేరువారననేల సూర్యచంద్రులు కళ్యాణోత్సవ సమయమున నలంకారమునకై సుధాలిప్తమగు నాగోపురమును జూచి యే కారణముననో కైలాసము వింధ్యమువలె నెదుగుచున్నదనుకొని మహాప్రభో! కైలాసపతీ! ఈ కైలాసమును మా దారికడ్డమురాకుండ కాపుమని ప్రార్థించుచున్నారు.

—♦ ఇంద్రనారద సంవాదము. ♦—

కస్మాన్నారద? భూతలాత్; సురమునే! భూలోకవార్తాద్య కా? ।
వజ్రిన్! వింధ్యవదేధతేద్య; కిమిదం? కైలాసనామాగిరిః ।
హేతుఃకోఽస్య? నగమ్యతే; కథమిదం జ్ఞాతంత్వయా? దర్శనాత్ ।
ఆరాత్కిం? నహిదూరతః; ననహితద్భద్రాచలే గోపురం ॥ 65

తా॥ నారదా! యెక్కడినుండి? భూలోకమునుండి; సురమునీ! భూలోకవార్తలేమి? వజ్రధరా! ఇప్పుడు వింధ్యమువలె నెదు

గుచున్నది; అదియేమి? కైలాసపర్వతము; కారణమేమి? మఱి నేమైన జగడము పెట్టితివా? నేనెఱుగను; అయిన నిది నీకెట్లు తెలిసెను? చూచుటచేత; దగ్గరకు పోయిచూచితివా? లేదు దూరము నుండియే చూచితి; కాదుకాదది భద్రాచలగోపురము.

—♦ అధ్యయనోత్సవ మండపము. ♦—

నానారత్నవిభావిభాసిత మహాచిత్రైరలంభూషితే ।
యస్మిన్నధ్యయనోత్సవే ప్రతిదినం మత్స్యాదిరూపావహాః ।
సీతాలక్ష్మణసంయుతః కలరవాః శ్రీపాశురాః సేవతే ।
శ్రీరామోనిశమస్తి గోపురవరస్యోదీచ్య సోమండపః ॥ 66

తా॥ నానారత్నకాంతుల చిత్తరువులచే నలంకరింపబడిన యధ్యయనోత్సవమండపమీ గోపురమునకు నుత్తరదిశయందున్నది. అధ్యయనోత్సవదినములలో సీతాలక్ష్మణసహితుడై మత్స్యకూర్మాది యూపములతో రాముడందు వేంచేసి కలవరములగు పాశురముల వినును.

♦—చుట్టుకోవెలలు. ♦—

విష్వక్సేనహయాస్యరంగపతయస్సంతానగోపాలకః ।
శ్రీనారాయణ వేంకటేశవరదాః కోదండరామోపరః ।
గోపాలోవరకృష్ణసాగరపరః శ్రీవాసుదేవోఽపరః ।
గోదాచైవవరాహక ప్రభృతయ స్సంత్యత్రసాలాంతరే॥ 67

తా॥ విష్వక్సేన, హయగ్రీవ, రంగనాయక, సంతానగోపాల నారాయణ, వేంకటేశ, వరదరాజ, కోదండరామ, కృష్ణసాగరగోపాల, పరవాసుదేవ, గోదా, వరాహస్వాములును;

కూరేశశ్చ పరాంకుశశ్చ పరకాలాఖ్యాతయోగీశ్వరః ।
యోగిభూతిసమాహ్వయో వరవరశ్శ్రీవిప్రనారాయణః ।

శ్రీరామానుజ భక్తిసారవిదితా యోగీసరోనామకః ।
సంత్యేతే మునివాహనోఽత్రపరిత శ్రీవిష్ణుచిత్తాదయః ॥ 68

తా॥ కూరేశ, పరాంకుశ, పరకాలయోగి, భూతయోగి, వర వరయోగి, విప్రనారాయణ, రామానుజ, భక్తిసార, మునివాహన, విష్ణుచిత్తాదులగు, మహాభక్తులును నీమండపము మొదలుగ రామాల యమునకు చుట్టును ప్రాకారముగ నేర్పడిన దేవళముల నుందురు.

పురందరదిశిస్ఫురన్మకురముఖ్య విభ్రాజితం ।
ద్విధాయుపశిలాకిశావృత చతుర్దిశం రాజతే ।
అమోత్సవపదం ప్రదక్షిణాః ధాతుతద్దర్పణే ।
సదాధరణిజా ధవప్రతికృతిర్దరీదృశ్యతే ॥ 69

ఈ రెండవప్రాకారమున తూర్పుగా నొక పెద్ద నిలువుటద్దము తోడను, చుట్టు నమర్చబడిన సినుపకటకటాలతోడను, రమ్యమగు సమావాస్యామండపమున్నది. చుట్టు సేవ యపుడందలియద్దమునరాము లవారి ప్రతిబింబదర్శనము చేతురు.

ప్రాచ్యామేవచకాస్తి సర్వవిదితో గోపాలదేవాలయః ।
తస్మాద్దామపదాంకితో ఒ క్షదిశి తద్భద్రిస్య మూర్ధామహా ।
స్తంభౌద్వ్యాలసత స్తదాలయ పురోభాగే శిలానిర్మితౌ ।
యత్రభ్రాజతిశాసనాళిరమలా ప్రాచీనపుణ్యాత్మనాం ॥ 70

తా॥ తూర్పుదిశనే గోపాలదేవాలయమును దానికిదక్షిణమున రామపదాంకితమగు భద్రిని శిరముగల గుడియు గలవు. భద్రినిశిర మున కెదురుగ రెండు శిలాస్తంభము లున్నవి. ఆ స్తంభములపైని ప్రాచీనపుణ్యాత్ముల శాసనము లున్నవి.

మధ్యేస్తంభయుగస్య చిహ్నితమ భూత్సీతాపదద్వంద్వకం ।
రేఖాఫధ్వజ శంఖచక్రకులిశా ~~భ్రాజచ్ఛత్రహాలాండజ~~ కారాభిరత్యుజ్జ్వలం ।
~~భ్రాజచ్ఛత్రహాలాండజముఖ సద్మా~~ భిరత్యుజ్జ్వలం ।
~~దృష్ట్వా మార్జనస్తనం నపి బతిప్రాయుకః పునర్మానవః~~ ॥ 71
పశ్యెద్దలోచన గోచరే సకృదపి ధ్వస్తాఘసంఘోనరో ।
మాతుస్తన్యమసౌకదాపి పిబతి ప్రాయోనజన్మాంతరే ॥

తా॥ ఆ స్తంభములనడుమ శంఖచక్రాది రేఖలుగల సీతాపద ద్వంద్వమున్నది. భక్తియుక్తులై యీ పదద్వంద్వ సేవజేయువారిక నెన్నడును తల్లిపాలు త్రాగరు. (ముక్తినొందుదురు.)

భద్రిస్యమూర్ధ్నో౽గ్రే ముఖమండపేతు ।
స్థిత్వాసుధాం యచ్ఛతిమోహినీత్వం ।
ప్రాప్తస్సురాణామివదైత్య శత్రుః ।
స్సీతాపతి ర్భర్మఘటేన నౄణాం ॥ 72

తా॥ భద్రినిశిరమున కెదురుగనున్న ముఖమండపమున స్వామి మోహినీరూపమున వేంచేసి దేవతలకువలె నరులకమృతమును బంగరు కలశముతో బంచిపెట్టును.

యైరాప్తం త్వమృతం భవంతివిబుధా యై ర్నాప్యతే తే౽సురాః ।
ఇత్యాఖ్యాంతితదాతదేవ మనసిక్షిప్త్వాతు తత్రాంజసా ।
తత్ప్రాప్తుం సకలాజనా అపి తదా కోలాహలం కుర్వతే ।
శ్రుత్వాయం విబుధాస్స్మరంతి మనసా దేవాసురాయోధనం ॥ 73

తా॥ అప్పుడు అమృతముదొరకినవారు దేవతలనియు దొరకని వారు రాక్షసులనియు వాడుక. కావున నక్కడికివచ్చిన వేలకొలది జను లధికారు లెంతయోపిన నాగక యమృతము దొరకదేమో యను నాదుర్దాతో నతి కోలాహలముచేతురు. అయ్యదివిని పెద్దలు పూర్వము జరిగిన దేవాసురయుద్ధమును తలచుకొందురు.

ప్రాకారభూతాదిశి దక్షిణస్యాం । ఆ గోపురంరాజతి రమ్యపంక్తిః ।
దేవాలయానాం కిల రాజ్యలక్ష్మ్యా । శ్రీభర్మసీతాముఖ దేవతానాం॥ 74

తా॥ దక్షిణదిశను ప్రాకారముగానున్న దేవళముల కనకసీతాది దేవతలు కలరు.

హిరణ్యదేవాలయ యామ్యభాగే । విభాతియ ద్దక్షిణగోపురం తత్
తస్మాత్తు సోపానపరంపరా స్తి । యస్యాశ్చపార్శ్వే కరవీరవృక్షః ॥ 75

తా॥ బంగరు దేవళమునకు దక్షిణమున దక్షిణగోపురమును అ గోపురమునుండి క్రిందికి దిగుటకు మెట్లును, నా మెట్లుప్రక్క నొక గన్నేరుచెట్టును గలవు.

పశ్చాన్ముఖస్య రఘువీరవరాలయస్య ।
కైలాసపర్వతనిభస్య చ గోపురస్య ।
మధ్యేవిభాతి దశతాళసముచ్ఛ్రియోర్ధ్వః ।
స్తంభస్సదా గరుడకేతు విరాజమానః ॥ 76

తా॥ పడమరముఖముగానున్న రామాలయమునకును, కైలాస మువలెనున్న గోపురమునకును నడుమ పదితాళ్ళపొడుగు గరుడధ్వజ స్తంభమున్నది.

విపులో ముఖమండపః పురా । రచితో గోపనమంత్రిణా స్తియః ।
అధునాపి తదగ్రభాగ ఆస్తే । వలయాకారక తాళలక్షణం ॥ 77

తా॥ రామదేవాలయముకెదుట పెద్ద ముఖమండపము కలదు. దాని ముందువైపున తాటిచెట్టుండుటచే నర్ధచంద్రాకారముగ మలిచి యమర్చిన చూరురాయి యిప్పటికిని నక్కడ నొక తాటిచెట్టుండునది యను కథకు తార్కాణముగ నున్నది.

దమ్మక్క స్వప్నమధ్యే నయనవిషయ తాం ప్రాప్య రామశ్శశంస ।
యత్తాళస్త్వైవమహ్యాం నయఫలమితితాం తస్యతాళస్యసత్వాత్ ।
తత్కాలేతత్రభక్త స్తదపహ్యతికృతౌ భీతిముద్బోధయిష్యన్ ।
వృత్తాకారంశిలాయా వ్యరచయదితిత న్మండపస్యప్రసిద్ధిః ॥ 78

తా॥ పోకల దమ్మక్కకు కలలోగనపడి యే తాటిచెట్టుపండును నాకు నివేదనచేయుమని రాముడుచెప్పెనో యాకాలమున నాతాటిచె ట్టచటనుండుటచే దాని తీసివేయుటకు భయపడెనని మనకు దోచుటకు రాముదానా చూరురాతి నట్లు మలిపించెనని చెప్పుదురు.

—♦ ఆంజనేయస్వామి. ♦—

శ్రీరామనామ వచసా సతతం బ్రువాణ ।
శ్రీమారుతిర్జయతి బాష్పపరీత నేత్రః ।
తార్క్ష్యధ్వజస్య ముఖభాసుర మండపస్య ।
మధ్యే రఘువర దర్శనసాగర ఏవ ॥ 79

తా॥ గరుడధ్వజమునకును, ముఖమండపమునకును నడుమ రాముని కెదురుగ నెల్లప్పుడును రామనామ జపము జేయుచు నానంద బాష్ప పూరితలోచనుడైన యాంజనేయుని యాలయము కలదు.

ప్రాసాదస్య పురః పురశ్చ మహతః శ్రీగోపురస్యాప్యధః ।
కీతిద్వార తటావరోహణ మహాసోపానమార్గస్య చ ।
పార్శ్వే మంగళచిత్రకూటభవనే సంయోజ్య హస్తావుభౌ ।
రామానుగ్రహకాంక్షిణా హనుమతా సర్వత్ర సంస్థీయతే॥ 80

తా॥ ఈమారుతి రామానుగ్రహమునకై దేవళమునకెదుటను, పెద్దగోపురమున కెదురుగ క్రిందను, నిత్తడిద్వారమునుండి దిగు సోపానముల ప్రక్కను చిత్రకూటముననను నెల్లయెడల కాచుకొనియుండును.

—♦ గర్భాలయము మూలస్వామి. ♦—

నరామో నసీతా నభద్రాద్రి రేషః ।
నవారామ భక్తాః పరీతాః కిలామీ ।
సమేతశ్శ్రియా నిత్యసూరివ్రజేన ।
మహావిష్ణురేష వైకుంఠవాసీ ॥ 81

తా॥ గర్భాలయమున మూలస్వామినిజూచిన నీతడు రాముడును గాడు ఈమె సీతయునుగాదు చుట్టును వీరు రామభక్తులును గారు. ఇది భద్రాద్రియును గాదు; ఇక నేమన; నిది వైకుంఠము మహాలక్ష్మితోడను నిత్యసూరులతోడను గూడిన మహావిష్ణువితడేనని తోచును.

చతుర్బాహుమత్త్వాచ్చ శంఖారిమత్త్వా
ద్గరుత్మద్ధ్వజత్వాద్ధియా సంయుతత్వాత్ ।
అమేయప్రభాపుంజసంయోగవత్త్వా ।
న్మహావిష్ణుదేవైష వైకుంఠవాసీ ॥ 82

తా॥ చతుర్బాహుఁడగుటచేతను, శంఖచక్రముల ధరించుట చేతను, గరుడధ్వజుఁడగుటచేతను, అపరిమితానిర్వాచ్య తేజోయుతుఁడగుటచేతను, నితఁడు లక్ష్మీసహితుఁడగు శ్రీహరియే.

విరజానహి గౌతమీత్వియం ।
నహిభద్రాద్రిరయం రమేశలోకః ।
హరిరేషనలక్ష్మణాగ్రజో ।
నహిసీతాసుదతీరమైవసాక్షాత్ ॥ 83

తా॥ మరియు నీనది విరజగాని గౌతమికాదు, వైకుంఠముగాని యిది భద్రాద్రికాదు, ఈతఁడు శ్రీహరియేగాని రాముఁడుకాఁడు, నీమెయు సాక్షాల్లక్ష్మిగాని సీతకాదు.

నహరిర్యదిదోశ్చతుష్టయః । కథితం రాఘవవర్ణనే క్వచిద్వా ।
నిరగాదయిమంజసాయతో । భువనాత్త్వాదను నిర్జగామలక్ష్మీః ॥ 84

తా॥ ఈతఁడు వైకుంఠనివాసికానిచో రామునకు నాల్గుచేతులున్నట్లెక్కడనైన వర్ణించిరా? భద్రునకిచ్చిన వరమును మఱచితి గదా యని త్వరగా శ్రీహరి వచ్చినందున లక్ష్మియు వెంటవచ్చెను.

గర్భాలయస్యాపి ముఖేవిశాలా । శాలాస్థితన్మండప పూర్వదేశే
తస్యాం ప్రభుత్వోత్సవమన్వహంచ । నిత్యాగ్నిహోత్రం చలతీశ్వరస్య॥

తా॥ గర్భాలయమునకు ముఖమండపమునకును నడుమ నొక విశాలమగు నంకణము కలదు. అందు ప్రతిదినమునను నిత్యాగ్నిహోత్రి ప్రభుత్వోత్సవములు జరుగును.

దంతధావనమహోత్సవాయ వై । నిర్మితం లసతిచాత్రమందిరం
తత్రరామముపవేశ్యచాన్వహం । కారయంతిఖిలు దంతధావనం॥ 86

తా॥ అచటనే దక్షిణపునైపున దంతధావన మందిరమున్నది. అందు స్వామిని వేంచేయింపజేసి దంతధావనము చేయింతురు.

దంతధావనగృహాదనంతరం । జానకీరఘుకులావతంసయోః ।
భూషణప్రకరమందిరం వరం । రాజతే వృథక వాటసంవృతం ॥ 87

తా॥ దంతధావన మందిరము నానుకొని దిట్టములగు తలుపులు గల సీతారాముల భూషణశాల కలదు.

—♦ రామాంతఃపురము. ♦—

కించాంతఃపురమందిరం విలసతి । శ్రీజానకీరామయోః ।
నానాలేఖ్యక చిత్రపుంజరుచిరం । సద్దర్పణాభ్రాజితం ।
రత్నస్ఫాటికరాజతాంగవిల । సత్పర్యంక రత్నాన్వితం ।
విద్యుద్దీప సహ స్రకాంతికలితం । శ్రీమద్వితానోజ్వలం ॥

తా॥ మరియు నావిశాలాంకణమున నుత్తరదిశను సీతారాముల యంతఃపురమున్నది. పలురకముల బొమ్మలును, పటములును, నద్దములును; రత్నాలకోళ్ళును స్ఫటికాలపట్టెలును, వెండిచిరికీలును గల దివ్యమైన మంచమును, దేదీప్యమానమగు చాందిని యు మెరుపుదీపములును,

కస్తూరీనళదాసితాగరుచయ శ్రీగంధవిస్ఫూర్జితం ।
మల్లీకేసర జాజికాముఖసుమప్రాగ్భారసంశోభితం ।
ద్రాక్షాసారమధూళికా రతిఫలప్రఖ్యాసవైస్సత్ఫలైః ।
రంభాదవ్యరసాలదాడిమముఖైః ప్రద్యోతితం సర్వతః ॥ 89

కస్తూరి, వట్టివేళ్ళు, కృష్ణాగరు, శ్రీగంధమును, మల్లెలు, పొగడలు, సన్నజాజులు మొదలగు పూలును, ద్రాక్షాసార, మధూళికా,

గతిఫలాదులగు నాసవములును, రంభా, రసాల, దాడిమాదులగు ఫలములును, నాయంతఃపురమున నుండును.

స్వర్ణాకారవిరాజితైర్బహుతరైస్తాంబూలపర్ణైరపి ।
ముక్తాచూర్ణశలాటుకోటిసహితైః కర్పూరకోశైస్తథా ।
రాజత్కేసరిపత్రికాప్రకలితైశ్చైలాలవంగాదిభిః ।
పూర్ణా నిస్తులవస్తురంజితతమం కామస్య సందీపనం ॥ 90

తా॥ మఱియు బంగరుకాంతిగల తమలపాకులతోడను, వెండి సున్నపుకాయలతోడను, కర్పూరపుబరణులతోడను, కుంకుమపువ్వు, జాజికాయ జాపత్రి ఏలకకాయలు లవంగాలు, నివిసవియననేల సాటిలేని యమూల్యవస్తువులతోడను నిండి నిత్యకామసందీపనమై యా యంతఃపురము రాజిల్లును.

ముక్తాజాలవిభూషితాంతర మహావజ్రోల్లసచ్ఛృంఖలా ।
బద్ధానూల్యమణిప్రవేకఖిలసన్మంచోజ్వలే భాసురే ।
యస్మిన్ సంవిశతి ప్రభౌ జనకజాజానౌ తయోర్జాయయా ।
భక్తాశ్చామరవీజనైస్సవినయైర్నిద్రాపయంత్యన్వహం ॥ 91

తా॥ అందు వజ్రపుగొలుసులకు ముత్యాలదండ లలంకరించి చాందినికి పెద్దపెద్ద వజ్రముల వ్రేలాడగట్టియున్న యమూల్యాలమంచము కలదు. దానిపై సీతాపతి సతితోశయనింప భక్తులు ప్రతిదినమునను వింజామరలతో వినయపూర్వకముగ వీచుచు స్వామిని నిద్రపుచ్చుదురు.

నిద్రాపయిత్వా నిశిరమ్యగీతైః । ద్వార్యాంతు దద్ద్వారతలాద్ధిభక్తాః ॥
దిక్పాలకానామథజాగృతేతి । సంబోధ్య తేయాంతి గృహాయనిత్యం॥ 92

తా॥ భజనపరులు శ్రావ్యములగు పాటల పాడిపాడి స్వామినిట్లు నిద్రపుచ్చి మెల్లగ నుత్తరద్వారమునుండి వెలుపలికివచ్చి దిక్పాలకులారా మా సీతారాములు నిద్రించుచున్నారు జాగ్రతగా నుండుడని హెచ్చరించి యిండ్లకుపోదురు.

అస్త్యుత్తరస్యాందిశి గోపురంచ । తస్మాద్బహీరాజతిమండపశ్చ

యో ద్వాదశీమండపనామధేయం । గతస్తదారామవిభోర్నివేశాత్ ॥93

తా॥ ఉత్తరదిశనుకూడ నొక గోపురమున్నది. దాని వెలుపల నున్న మండపమున ద్వాదశినాడు స్వామి వేంచేయును గాన దాని ద్వాదశీ మండపమందురు.

భువననిధికుమార్యా ద్వాదశీ మండపాగ్రే ।
పరిలసతి మహీయానాలయో భద్రశైలే ।
పరిణతగురుపుణ్యైః కృష్ణమాచార్యనామా ।
వ్యరచయదిమ ముచ్చైస్థ్సానమాకాంక్షమాణః ॥ 94

తా॥ ద్వాదశీమండపమున కెదురుగ పూర్వపుణ్యము ఫలింపగా మంచిబుద్ధిపుట్టి కామసముద్రం కృష్ణమాచార్యులు మహాలక్ష్మి యాలయమును గట్టించెను.

ఏకాదశీమండప ఏకఆస్తే । శ్రీ ద్వాదశీమండప పూర్వభాగే

యస్మింస్తుగోష్ఠీ కిల వైష్ణవానాం ।జేజీయతే దాశరథేః పురస్తాత్ ॥ 95

తా॥ ద్వాదశీమండపమునకుతూర్పున నేకాదశీమండప ముండును. ఏకాదశినాడు స్వామి నందు వేంచేయించి శ్రీవైష్ణవులుగోష్ఠిసలుపుదురు.

భద్రాద్రేశ్శిఖరేస్థితస్య మహతశ్శ్రీరామ దేవాలయ ।
ప్రాకారస్య ధనేశదిశ్యతులితా సోపానపంక్తిః కృతా ।
తద్ద్వారా నవమండపే ఽ క్షుతసమా సోపాయసీతాపతిః ।
సీతాలక్ష్మణసంయుతో ఽవతరతి స్వర్ణాలయాద్భూతలం ॥ 96

తా॥ భద్రాద్రిపైనున్న శ్రీరాముల స్వర్ణాలయమునుండి స్వామి యుత్తరదిశనుండి దిగుటకు సోపానములున్నవి. శ్రీరామనవమినాడు తలబ్రాలు పోసుకొనుటకు రాముడా మెట్లమీదనుండి క్రిందికిదిగి నూతన కల్యాణమండపమున ప్రవేశించును.

పరిత్యంతశైలే ఽస్తిహి భద్రిశైల । పశ్చాద్విభాగే నరసింహదేవః
ప్రాసాద సోపానపరంపరాస్య । శ్రీసూర్యవీధ్యాం పరిదృశ్యతేస్మ ॥ 97

తా॥ రామాలయమునకు భద్రగిరికి పడమటనున్న గుట్టపైని నరసింహస్వామి యాలయము కలదు. దాని సోపానములు సూర్యవీధి లోనికే యున్నవి.

—◆ శివాలయము ◆—

శ్రీరామలింగేశ్వర ఏవ సాక్షాత్ । క్షేత్రస్య [illegible] ముకస్య
[illegible] తాసత ఆస్తే [illegible] దక్షిణా [illegible] । దిశ్యేవ విశ్వేశ్వరసంయుతో ఽత్ర ॥ 98

తా॥ సాక్షాద్రామలింగేశ్వరుడు భద్రాద్రికి క్షేత్రపాలకుడు, ఆ దేవుడు విశ్వేశ్వరునితో రామాలయమునకు దక్షిణదిశ నుండును.

ముఞ్చన్ జనస్స్వగృహం విహాయకో । [illegible] మానం న జహాతి భూతలే
పురహా పుంపాలకో [illegible] । [illegible] భద్రాచలే పూర్వ రేయతః ॥ 99

తా॥ ఇల్లువిడచి పరదేశముపోయిన నెవడు గౌరవమును కోలుపోడు? పురహరుడే యంతవాడు భద్రాచలమున నూరికావలివాడాయెను. చూడుడు.

గ్రామస్య కస్యాప్యధికారభాగ । స్యయోగ్యపవాస్య పురేపిదాస్యే
రసాసు [illegible] పురేనివాసీ । కైలాసనాథోఽత్ర నిదర్శనం నః॥ 100

తా॥ ఒకయూరి యధికారి మఱియొకయూర బంటును గాడనుటకు శ్రీరామునియూర క్షేత్రపాలకుడుగ నున్న కైలాసనాథుడు నిదర్శనము.

అష్టైశ్వర్యయుత స్స్వభావితరణా యాన్యేభ్య ఇత్యంజసా ।
బుద్ధిం స్ఫారయితుం వసన్ లఘుతరే భద్రాద్రివాటే శివః ।
శశ్వద్భోగపరస్య రామనృపతేః క్షేత్రం స్వయం పాలయన్ ।
దీనబ్రాహ్మణవద్గిరీశతనయా యుక్తో దరీదృశ్యతే ॥ 101

తా॥ అష్టయిశ్వర్యములున్నను నవి యితరుల కిచ్చుటకుగాని తా ననుభవించుటకు గాదని లోకుల కూహగలుగునట్లు చేయుటకై శివుడు భద్రగిరివద్ద చిన్నగుట్టపై కాపురముండి స్వయముగ నానా భోగపరుడగు రామునిక్షేత్రమును గాయుచు పార్వతితోడ పేద బాపని చందమున గనపడును.

మూఢో నిందతు భోగలేశరహితో విశ్వేశ్వరో తేతి వా ।
విష్ణోరభ్యధికత్వవర్ణన పరశ్శ్రీవైష్ణవో నందతు ।
అష్టైశ్వర్యయుతస్య శంకరవిభోరారాధనస్య ధ్రువం ।
నానాభోగపరంపరేతిఫలితం రామేణజోఘుష్యతే ॥ 102

తా॥ మూఢుడు భోగలేశము నెరుగనివాడేమి విశ్వేశ్వరుడని నిందించినను, శ్రీవైష్ణవుడు మావిష్ణువే నానాభోగముల ననుభవించును గాన నెక్కువవాడని పంతెసించినను రాముడుమాత్రము తా ననుభవించు నానాభోగములును నీశ్వరారాధనకు ఫలమని సాటించుచుండును.

విష్ణోస్సృష్టిఫలంభవేదతులితం శూలంశివస్య ధ్రువం ।
చక్రం వాస్తు శివార్చనేన హరిణా లబ్ధం కిమేతేనః ।
తత్తత్కార్య సమర్థనాయ తనిమా స్వీకారకార్యేరతా ।
వేత్తౌ తత్వదశా విచారసమయే త్వద్వైతమేవానయోః ॥ 103

తా॥ శివునకు శూలమును విష్ణువిచ్చెను గాన విష్ణు వెక్కువవాడని వైష్ణవుడును, విష్ణువునకు శివుడు చక్రమునిచ్చెను గాన శివుడే యెక్కువయని శైవుడును వాదమాడుదురు. కాని దానితో మనకేమి? ఆయా పనుల నెరవేర్పు నపుడుభయులు నొకరికొకరు లొంగుదురు. తత్వవిచారసమయమున నిద్దరకు నద్వైతమే.

ప్రాతర్మధ్యందినే చాప్యహో నివిరమితే యత్రభేర్యాది కాని ।
ఘుష్యంతే రామచంద్రప్రభు కులనియత ప్రాభవద్యోతనాయ ।
యస్మిన్ శ్రీరంగనాథో వసతి రచితే సౌధరత్నే ప్రియాభ్యాం ।
సామం ప్రత్యంతశైలశ్రియమనునిశం సర్వతో యస్య పూర్వ ॥104

తా॥ త్రిసంధ్యలయందును రాముని దేవాలయము ముందర రాజచిహ్నముగా మోగించు వాద్యములు ఏగుట్టపైని వాయించబడునో రామాలయమునకు దక్షిణమునయున్న యీ గుట్టపైని రంగనాయకులు యిద్దరాండ్రతో రమ్యమగు దేవళమున సుఖముగ నుండును. దానిచుట్టు నూరున్నది.

—♦ వేంకటరమణ హరిదాసుగారి యన్నసత్రము. ♦—

శ్రీరంగేశ్వరశైల దక్షిణతటే విహారయాలంకృతే।
శ్రీమద్వేంకటశబ్దపూర్వ రమణ ప్రఖ్యాత ధర్మాలయః।
ఆస్తే లక్ష్మణ మైథిలీసహచరో రామశ్చకాత్యాయనీ।
పూజ్యంతే పురహరచయత్రిసతతం నిత్యాన్నదానస్థలే॥ 105

తా॥ రంగనిగుట్టకు దక్షిణమున నొకవీధికలదు. అందు స్మార్త బ్రాహ్మణుల యిండ్లును, పమిడిఘంటల వేంకటరమణ హరిదాసుగారి యన్నసత్రమును కలవు. ఆసత్రమున నొక పంచాయతనశివాలయము కలదు. మఱియు సీతారామలక్ష్మణులును జగదంబయు నా నిత్యాన్నదాన స్థలమున బూజింపబడుచుందురు

ఏతావతా నన్వనుమేయమస్య।
మనోబలం శ్రీరమణాభిధస్య।
యాచ్ఞాంవినా ప్రత్యహమన్నమద్ధా।
సహస్రశో ఽ న్నాతురకోటయే ఽ దాత్॥ 106

తా॥ ఆ వెంకటరమణ హరిదాసెవ్వరిని యాచింపకయే ప్రతిదినమున నన్నిజాతుల యన్నాతురులకును నన్నముబెట్టుచుండుటచే నా మహనీయు డెంత మనోబలముకలవాడు యనితోచును.

నూనం జన్మాంతరవితరణం సూచయత్యత్ర జన్మ।
న్యైవం యాచ్ఞావిరహిత మహద్యన్నలాభోజనస్య।

నో చేదేవం కథమిహ నైష్ఠికబ్రహ్మచారీ ।
దైన్యహీనత్వా ధనమధిగమే దన్నదానాయశశ్వత్ ॥ 107

తా॥ "చిట్టినబాల్లి పుట్టెట చేసినాక్షి" యను సామెత యీమనసా నీయుపవాటి వారలం వెలవడియుండును. కాకున్న నీ నైష్ఠికబ్రహ్మచారి యాచాన్న దైన్యము లేకుండ వేలకొలది జనుల కన్నదానము నెట్లు చేయగలిగెను?

కిం చాత్యంతమహ్యాద్భుతం స్ఫారమేనో ।
రామస్యార్థే కారితో మండపో ఽత్ర ।
వాంఛామాలం పాత్రజాతం ప్రభూతం ।
యత్సాహస్ర బ్రాహ్మణానాం సభుచ్ఛ ॥ 108

తా॥ మఱియు నీ బ్రహ్మచారి రామునికై యిచ్చట గట్టించిన మండపమును, కళ్యాణోత్సవసమయమున జేయు సంతర్పణకు సంపాదింపబడిన పాత్రసామగ్రియు నాశ్చర్యమును గలిగించును. ఏలన, నీ రెండు పనులును జమీందారులవంటివారు చేయదగినవే!!! ఆ పాత్రసామగ్రి యొక్కసారి వేయిమంది వంటకు సరిపోవును.

శ్రీమానధ్యయనోత్సవేషు నృహరేః । రామోన్నానోవపుః
వైకుంఠాఖ్యమహోత్సవే ప్రచలితే । చైకాదశీపర్వణి
అన్యస్మిన్నపిరాత్రి పర్వదివసే । నిత్యాన్నదానస్థలే
విభ్రాజచ్చతురశ్రమండపతలే । విశ్రమ్య యాతిచ్ఛయా ॥ 109

తా॥ ఆ మండపమునకు శ్రీరామచంద్రప్రభువు అధ్యయనోత్సవములలో నరహరిరూపుదాల్చిననాడును, ముక్కోటిఏకాదశినాడును, రాపత్తు ఉత్సవములలో నాకనాడును స్వస్వరూపముతోడను వచ్చి కొంచెము విశ్రమించి తనయిచ్చవచ్చినట్లు బోవుచుండును.

కళ్యాణోత్సవవాసరేషుమిళితా మన్నాతురాణాం నృణాం ।
సత్రాగారమిదం క్షుధేఽపివిపులా స్నానాయసాగౌతమీ ।

సన్యాతాం యది చైత్రమాసమిహిర క్రూరార్చిషా తప్యతాం ।
హాహాకార రవం తదా ప్రచలితం కో వా కథం వారయేత్ ॥ 110

తా॥ సీతాకళ్యాణోత్సవ సమయమున స్నాతులై వచ్చిన వేలకొలది జనుల భోజనమునకై సత్రమును, స్నానపానాదుల కావిమల సలిలయగు గౌతమియు లేకున్న నప్పుడు చైత్రమాసపు యెండకు పరితపించు జనులలో గలిగిన హాహాకారము నెవడెట్లు వారించును.

స్మార్త బ్రాహ్మణబృంద గేహనిచయః తస్యోత్తరం వర్తతే ।
మూలస్థాపిత వాయుసూనునిలయ శ్చాశ్వత్థశాఖీ మహాన్ ।
చక్రాకారకృతోదిశా విలసితశ్చాశ్వజ్ఞైస్సేవితః ।
శాఖావ్యాప్తనివిష్టపక్షినివహై రాకూజితో౽స్త్యేకతః ॥ 111

తా॥ ఆ సత్రముకుత్తర వీధిలో స్మార్త బ్రాహ్మణుల యిండ్లును, చక్రాకారముగ నరుగుగట్టి మొదట నాంజనేయుని బ్రతిష్ఠించిన యొక రావిచెట్టును గలవు. ఆ యరుగుపైన జనులు గూర్చుండి కోలాహలము జేయుదురు. చెట్టు కొమ్మలపై పక్షులు కలకలము చేయును.

అశ్వత్థవృక్షోత్తరదిగ్విభాగే । వీథ్యాం స్థితానాం ద్విజగేహమధ్యే
పాల్వంచ రాష్ట్రాధిపతేశ్చ కాస్తి। గృహం విశాలం బహువాస యోగ్యం॥ 112

తా॥ ఆరావిచెట్టున కుత్తరముగ నున్నవీధిలో బ్రాహ్మణుల యిండ్లనడుమ పాల్వంచ రాజావారి బహుజనవాస యోగ్యమగు గృహము కలదు.

—♦ ప్రసన్నాంజనేయులు. ♦—

గోదావర్యాస్తటమను మహాతింత్రిణీ పాదపానాం ।
శశ్వన్మార్గశ్రమ ముపగతై స్తైర్థికైస్సేవితానాం ।
ప్రాంతే భక్తప్రవరరచితో వాయుసూన్వాలయో౽స్తి ।
యస్యాప్రాంతే జనతతికృతే నిర్మితా ధర్మశాలా ॥ 113

తా॥ సూర్యవీధికి పడమటికొనను గోదావరియొడ్డున పెద్దపెద్ద చింతచెట్లుండును. ఆచెట్లక్రింద మార్గశ్రాంతులగు పథికులెప్పుడు శ్రమదీర్చుకొనుచుందురు. ఆచెట్లప్రక్క నొకభక్తుడు ప్రసన్నాంజనేయుల యాలయము గట్టించెను. దానిప్రక్క నొక ధర్మశాల కలదు.

యః ప్రాతినిధ్యేంగ్లనృపాలకస్య । స్థితోపి నిర్గర్వ శిరోవిభూషా
మైత్రీమతానీదపి బాలకేన, ప్రదర్శయత్ కార్యవిధౌ స్వశౌర్యం॥114

తా॥ నిర్గర్వశిరోమణియైన యీమహనీయుడు తాను డిప్యూటీ కలెక్టరు పదవినున్నను నూరిలోని పిల్లవానితోగూడ మైత్రిచేసెనో కార్యవిధియందు మాత్రము స్వశౌర్యమును జూపెనో.

మరూరు లక్ష్మీనరసప్పనామా । మంత్రీశ్వరో నందవరీకశాఖీ
గోదావరీ రమ్యతటప్రదేశే । స వాయుసూనో రకరోత్ప్రతిష్ఠాం॥115

తా॥ నందవరీకశాఖయగు మరూరు లక్ష్మీనరసప్ప యను నామంత్రిశేఖరుడు గోదావరియొడ్డున నీ ప్రసన్నాంజనేయాలయమును గట్టించెను.

యస్మాద్రామమయం ప్రపంచమఖిలం పశ్యత్యసౌ మారుతిః ।
తస్మాల్లోచనగోచరత్వమయతాం జీవాత్మనాం వందనం ।
దుర్వారాంజలిబంధనేన సతతం లోకస్యబోధాందిశ ।
త్యేవం నమ్రి ఉపైష్యతి త్రిభువనాదాన్నత్య మిత్యం తతః ॥ 116

తా॥ ఆ ప్రసన్నాంజనేయులు ప్రపంచము నంతను రామమయముగ జూచును గాన కంటికిగనపడు జీవులకెల్ల వందనము జేయుచున్నట్లంజలిఘటించి ఇట్లు నావలె నమ్రిడగువాడు చివరకు ముల్లోకములకు నధికుడగునని లోకులకు బోధించుచుండును.

భవిష్యత్సరజ్యేష్ఠభావస్యచిహ్నం ।
ప్రసన్నత్వమేవేతి లోకస్య శంసత్ ।

ప్రసన్నాంజనేయః ప్రభావం నిగీర్య ।
ప్రకాశం నమస్కారమేవాతనోతి ॥ 117

తా॥ నా భవిష్యద్బ్రహ్మత్వమునకీ ప్రసన్నత్వమే గుర్తని లోకులకు బోధించుచు ప్రసన్నాంజనేయులు దనప్రభావము నంతను దాచి ప్రకటముగ నమస్కారమే జేయుచుండును.

—♦ గోదావరి. ♦—

రంగత్తుంగతరంగసంగతఘనా వర్షాసు యా జృంభతే ।
గ్రీష్మే యాం కృశతాం ప్రయాతి సురభా గోదావరీనిమ్నగా ।
లోకే సంపదాగమస్యచలతాం సంసూచయంతీ తథా ।
కాలే కష్టదశానివార్యతమతాం లోకస్య దృష్టాం తతః ॥

తా॥ వర్షాకాలమున తరంగములతో మేఘముల నంటుకొను నట్లున్న గోదావరి గ్రీష్మకాలమున కృశించి లోకమునకు సంపదాగమ మస్థిరమనియు నెంతవారికైన కష్టకాలమున కష్టములనివార్యములయు బోధించుచుండును.

క్వచిన్మకరభీకరహ్రదతలా క్వచిన్నీరజై ।
ర్యుతాసితమణిప్రభైః పరివృతా మహాప్రస్తరైః ।
క్వచిజ్జలవిహంగమైర్ఝషకృతే తపస్తత్పరైః ।
ద్విజాళి జలగాహనైస్త్వపి గౌతమీ శోభతే ॥ 119

తా॥ ఒకదిక్కున మొసళ్లచే భయంకరములగు మడుగులతోను, ఇంకొకదిక్కున సరసనీరజములతోడను, మఱియొకచోట నింద్రనీలములవంటి నల్లని రాళ్లతోడను, వేఱొకచో చేపలకై జపము చేయు పక్షులతోడను, బ్రాహ్మణుల యవగాహన స్నానములతో నింకొక స్థలమునను.

క్వచిల్లలితకేరళీచికురభంగి భంగాన్వితా ।
క్వచిత్కుసుమభాసురైస్సరసవేతసైర్గుంఫితా ।

క్వచిద్యువతివేణికా సదృశ నీరసద్రేణికా ।
విలోచన మహాత్మ్యవంచరికరీతిసాగౌతమీ ॥ 120

తా॥ ఇంకొక్కచోట మళయాళాంగనల చికురములపగిదినున్న చిన్న చిన్న తరంగములతోడను. వేరొకతావున పూచిన ప్రబ్బచెట్లతోడను, నింకొక్కతావున యావతుల జడవలె సన్నని జలప్రవాహము తోడను.

క్వచిచ్చటుగుడు స్వనైర్మిళితతర విగ ధావితాం ।
ప్రదోషసమయాగతైః స్వహృదయా క్రీడితాం ।
విలోసిత తాతలేచటుల పౌరయూనాంగతైః ।
అలంనయకౌతుకం దిశతి సంయుతా గౌతమీ ॥ 121

తా॥ సాయంకాలమున చెడుగుడుగుడనుచు విశాలములగు నిసుకతిన్నెలపై నగుగులిడుచు స్నేహితులతో నాడుకొను పౌరబాలుర గుంపులతోడను వేసవిని గౌతమి కన్నుల పండువుగా నుండును.

—◆ పునర్వసు మండపము. ◆—

పునర్వసుమహాత్మ్యవే ప్రభుస్థితియం మండపం ।
సదాశిశిర గౌతమీ పవనపోత సంసేవితం ।
చకాస్తి కిల మండపో వరదయాఖ్య ధర్మాలయ ।
ప్రభంజనసుతాలయప్రవర మధ్యదేశే మహాన్ ॥ 122

తా॥ వరదయ్యగారి సత్రమునకును ప్రసన్నాంజనేయాలయమునకును మధ్య పునర్వసు మండపమున్నది. స్వామియందు ప్రవేశించి నపుడు చల్లని గౌతమీ మారుతము సేవించును.

సమీరణమహానటో విమలగౌతమీవారి స ।
త్స్ఫురద్దరమణిస్ఫుర ద్విపులరమ్య రంగస్థలే ।

తరంగనినదచ్ఛలాద్దధిగిణేతిశబ్దాన్వదన్ ।
పునర్వసు మహోత్సవే రఘుపతిం సదా సేవతే ॥ 123

తా॥ మాంచాద్రిపై భువు పునర్వసు మండపమున వేంచేసిన స్వామిని గౌతమీ సవాహామని సింధుసలిలవిశాల తరంగస్థలమున వాయువను మహానటుడు తరంగధ్వనులమిషతో దధిగిణయను శబ్దముల బలుకుచు నటించి స్వామిని సేవించుచుండును.

పునర్వసుమహోత్సవే చలతి గౌతమీవారోథసి ।
క్షితిప్రసవ లక్ష్మణార్యముఖపద్మవాహప్రస్ఫుర ।
న్ముఖాంబుకణనామకాంబుజరసంసపీయస్వకం ।
సమీరణకిశోరక స్స్ఫుటయతి ద్విరేఫాయితం ॥ 124

తా॥ గౌతమీతీరమున పునర్వసు మండపమున మహోత్సవము జరుగుచుండ సీతారామలక్ష్మణుల ముఖపద్మములనున్న స్వేదకణ మకరందమును పానముజేసి సమీరకుమారుడు తన ద్విరేఫత్వమును స్ఫుటపరచుచుండును

నరసింహనివాసభూధర । క్షితిజాజాని మహీధరాంతరే
ప్రపహరస్తి సమృద్ధజీవన । స్సతతం నాగర జీవనాశ్రయః ॥ 125

తా॥ నరసింహస్వామి గుట్టకును, రాములవారుండు గుట్టకును నడుమ నొక భక్తునిచే ద్రవ్వింపబడి యెన్నడును వట్టిపోక నాగరజీవనాధారమగు నొక బావి కలదు.

భద్రాద్రే శ్శిఖరాదుదక్ప్రచితా త్సోపానమార్గాత్పునః ।
కూపః ప్రాచివిరాజతే మధురవాః పూరః పురాఖానితః ।
సీతారామ ఇతిద్యునామకలితే నాచార్యవర్యేణ తో ।
ధర్మార్థైమెవజనై స్సదా తదుదకం సద్వైవధైర్నీయతే ॥ 126

తా॥ భద్రాద్రిపైనుండి యుత్తరముగ దిగుటకు కట్టించిన సోపానములకు తూర్పున తియ్యని నీరుగల యొక బావి యున్నది. సీతారా

మాంచాన్యులను నొక పురవాసి ధర్మార్థమై యానూతిని తిరకాలము క్రింద త్రవ్వించెను. దానినుండి కావళ్లతో నీరు గొనిపోవుచుందురు.

—• తులసీవనము. •—

సీతాకాచన తత్పయః ప్రతిదినం నీత్వాఘటేనస్వయం ।
శ్రీరామార్చన కారణాయ తులసీ సత్కాననం సించతి ।
శూద్రేణం తులసీదళార్చనవిధౌ సాహాయ్యమాతన్వతీ ।
జానేయాస్యతి యజ్ఞ దానవిరతై ర్గమ్యంపదం శ్రీహరేః ॥ 127

తా॥ ఒక శూద్రవృద్ధ ప్రతిదినమునను నా నూతినీరు కడవతో తెచ్చి యా యుత్తర పోపానములకు పడమటనున్న స్వామివారి తులసి తోటకుబోసి పెంచును. ఇట్లు గాయుల తులసీదళపూజలకు సాయము జేయు పాదజాంగన యజ్ఞదానాదుల నాచరించినవారు బొందు శ్రీహరి పదమును బొందుననుకొనెదను. దానిపేరు సీత.

తులసీవనపోషణేననా । కిము న ప్రాప్స్యతి వైష్ణవం పదం
గరుడోపల పూజనాద్వృత । స్తులసీపూజ నమిష్యతే హరేః ॥ 128

తా॥ గరుడపచ్చలతో పూజించినదానికన్న తులసీపూజచే శ్రీహరి యెక్కువ సంతసించును కాన నీవిధమున తులసీపూజలకు సాయముజేయు నావృద్ధ వైకుంఠము నేలపొందదు ?

శుకపత్ర సమాన కాంతి మ । త్తులసీకానన దర్శనం హి యః
విదధాతిసజాతుపశ్యతి । హ్యసిపత్రాహ్వయ కాననం జనః ॥ 129

తా॥ మఱియు శుకపత్రములవలె కన్నులపండువుగా నుండు తులసీవన దర్శనముజేయువా డెన్నడును నరకములోనుండు అసిపత్రి మును జూడకు గదా.

నూతన కళ్యాణ మండపము.

అస్యోత్తరస్యాందిశి భద్రపాదే । ఆర్ద్రాత్రిక తారో... మండపో ఽన్యః ।
యస్యాభిముఖ్యేచ సుయామునాన । స్తంభాన్యసీతా... హృద్యః ॥ 130

తా॥ ఉత్తరదిశనున్న చిన్న గుట్టపైని రాముల వారి క్రొత్త తల బ్రాల మండపమున్నది. దానికెదురుగ కళ్యాణసమయమున పందిళ్లు వేయుటకై కట్టించిన నూతనసభ ... లున్నవి.

భూమిజారామయోః ... తారో... ।
నూతనే మండపే కుర్వాతే ... ।
రాజతే రాజతత్వోమ్మిత స్తంభవాన్ ।
మండపో నేత్రయోః ప్రీందః ... ॥ 131

తా॥ సీతారాముల యీ యక్షతారోపణ మండపము వెండి వలెనుండు స్తంభములతో సుఖముగ నుండును.

శ్రీ కాయమానేభిముఖం నివిష్టాః । కళ్యాణ రామస్యగుణాన్ గృణంతి
ఆర్ద్రాత్రికతారోపణదర్శనాయ । దేశాంతరాభ్యాగత భక్తసంఘాః ॥ 132

తా॥ తలబ్రాల జూచుటకై నానాదేశములనుండి భక్తులందరు నూ నీ మండపమున కెదురుగనున్న చలవపందిట కూర్చుండి కళ్యాణ రాముల గుణములు గీర్తింతురు.

పెరుమాళ్లతోట.

తస్మాత్ప్రాచి విరాజతే రఘుపతే రుద్యానరత్నం మహత్ ।
మధ్యే స్తంభచతుష్టయేన రచితో ఽత్రాస్తే మహాన్ మండపః
అస్మిన్ పుష్పవనే ప్రియాసహచరో రామో విహృత్యేచ్ఛయా ।
పాన్నాల వ్యూహ పుష్పగంధసహితం మందానిలం సేవతే ॥ 133

తా॥ ఈ కళ్యాణమండపమునకు తూర్పుగ కొంతదూరమున శ్రీరామచంద్రప్రభువువారి యుద్యాన మున్నది. దానినడుమ నున్న

నాల్గుస్తంభాల మండపమున సీతారాములు వనవిహారము చేసి వచ్చి కూర్చుండి మందమారుతమును సేవింతురు.

ఆలవాలవలయైరలంకృతాః । మల్లికాముఖలతోపవేష్టితాః
పుష్పవృక్షనిచయానృసేచితాః । వీక్ష్యతృప్తిమివాన్నైతి రాఘవః॥ 134

తా॥ చక్కని పాదులుగల పుష్పవృక్షముల మల్లెలు మొదలగు తీగలు చుట్టుకొనియుండును. ఎల్లప్పుడును తడుపబడి నవనవలాడు ఆచెట్ల నెంతసేపుచూచినను రాముని తనివితీరదు.

ఘటీయన్త్రోన్నీతం కలుషమమలం చాపి సలిలం ।
స్వయంపీత్వాయల్లాంగల తనుస ఋూూస్స్వశిరసా ।
సుధాతుల్యం తోయం ఘటసముఫలానాం సముదయే ।
దధానో లోకాధశం సుజనసమతాం చాత్రవహతి ॥ 135

తా॥ అందరికొబ్బరచెట్లు తాము మురికినీరోమంచినీరో మోటతోలి పోయగా త్రాగి స్వల్పోపకారము నొందిన సుజనులవలె లోకమునకు ఘనోపకారము చేయుటకై కడవలంత బొండ్లములతో నమృత తుల్యమగు నుదకమును ఎప్పుడు శిరమునబెట్టుకొని యుండును.

కుల్యాసు కేరళసతీ చకవాళితుల్య ।
భంగం సదావహతియత్రజలం సలీలం ।
రమ్యాలవాలకలితా అభితోరసాలా ।
మల్లీలతా స్సరసకేసర సంగతాశ్చ ॥ 136

తా॥ పిల్లకాలువలలో కేరళీచికుర తుల్యములగు చిన్న చిన్న తరంగములతో నీరు పారుచుండును. తియ్యమామిడిచెట్లపాదులు బలుసొంపుగ నుండును. మల్లెతీగ లక్కడి చక్కని పొగడల కెగబ్రాకును.

యస్యావృతిర్లసతి కంటకసంయుతాభిః ।
తస్వ్యభిరాయసలతాభిరలంహిక్ల్ప్తా ।
యత్రాస్తిపోషిత సమస్తలతాసమూహాః ।
కూపః ప్రమోద జనకో జనలోచనానాం ॥ 137

తా॥ ఆయుద్యానమునకు సన్నని మనుష్యుల్ని తీసికొని నావ
రణము జేసిరి. అచ్చట నీ పూలచెట్లకు జీవనాధారము చూ. గకన్నుల
కింపగు నొక బావి కలదు.

యస్మాత్పోకలవంశజాతవనితా దత్తం హి తాళీఫలం ।
శ్రీరామప్రభు రాదదే ప్రతిదినం భోగాయ తాళీవనం ।
తస్మాద్రామహితాయ చేత్యధిగత ప్రజ్ఞానిశేషైర్నవ ।
పుంభిః పుష్పవనే సమంతరువరై స్తాళీవనం వర్ధ్యతే॥ 138

తా॥ పోకల దమ్మక్క నివేదన చేసిన తాటిపండును శ్రీరామ
చంద్రు లారగించిరి గాన తాటితోట యీ దేవునికిష్టమనుకొని కాబోలు
ఆయుద్యానమున నొకప్రక్క తాటితోటను బెంచిరి.

ఫలాని తాళీ వనజాసపీతా । రామప్రభోస్సంతు నవాభవంతు
భోగాయ తాళీదళసంచయస్తు । చైత్రే ప్రపాసాధనతాముపైతి॥ 139

తా॥ ఈ తాటిచెట్లపండ్లు రాములభోగమున కుపయోగించినను
లేకున్నను వానియాకులు మాత్రము చైత్రమాసమున చలవపందిళ్ళ
కుపయోగపడుచున్నవి.

పత్రంవాపి సుమంఫలం యదపివాతోయం యతాత్మాతుయః ।
భక్త్యాయచ్ఛతిమేఽద్మి తత్ప్రియతరం నాస్మాత్పరం ప్రీతిదం ।
ఇత్యాజ్ఞాం మనసాస్మరన్ సభగవాన్ స్వస్యైవజగ్రాహతత్ ।
తాళం మానమిహాన్యథాఽత్ర జగతామీశస్య కిం దుర్లభం ॥ [illegible]

తా॥ "పత్రంపుష్పం ఫలంతోయం యోమేభక్త్యాప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః" పత్రమో పుష్పమో
ఫలమో లేక వట్టినీళ్ళో యెవడు భక్తితో నాకర్పణచేయునో దాని
నతిప్రీతితో దింతును అని తానే భగవంతుడనెను గాన భక్తితో దమ్మ
క్క యర్పించిన తాటిపండును స్వామి దినెనుగాని యీజగన్నాయకున
కేమిలేక తాటిపండు దినెను?

కచ్చేరీలు.

కళ్యాణమండప కుబేరదిశా ప్రదేశే ।
సంత్యాంగ్లభూమిపతి కార్యగృహాణిభూయః ।
తత్రైవచ ప్రతినిధే ర్గృహమస్తిరాజ్ఞః ।
ఆరక్షకాధిపగృహా ప్రభృతీనిసంతి ॥ 141

తా॥ కళ్యాణమండపమున కుత్తరముగ నింగ్లీషువారి కచ్చేరీలన్నియు నున్నవి. రాజప్రతినిధిభవనమును పోలీసు సూపరింటెండెంట్ బంగాళాయును నాకైపుననే యున్నవి.

శ్రీమద్భద్రాచలపుర బహిఃప్రాగ్దిశి భ్రాజమానం ।
వైద్యాగారం లసతిసుభగం హ్యాంగ్లభూపాలకస్య ।
యస్యప్రాంతేవసతి విపులహ్యాంగ్ల విద్యాపరాణాం ।
విద్యాశాలా వివిధకులజైః పూరితాబాలబృందైః ॥ 142

తా॥ భద్రాచలమున తూర్పుదిశను ఆంగ్లేయ వైద్యశాలయు, నన్నికులములవారును జదువుకొను నాంగ్లపాఠశాలయు గలవు.

విహారభవనం లసత్యవిరతం విహారాగతైః ।
పురేత్రపురవాసిభి ర్వివిధపత్రికాపాఠకైః ।
ప్రకీర్ణమపి కందుకప్రముఖసాధనైః ఖేలతాం ।
నృణాం లలితభాషిత ప్రహసితస్వనైః పూరితం ॥ 143

తా॥ భద్రాచలమునందలి విహారభవనమున (క్లబ్) నూరివారిందరు సాయంకాలమునజేరి కొందరు నానావిధ పత్రికలను జదువుదురు. కొందరు బంతులు మొదలగు సాధనములతో నాటలాడుదురు. మఱికొందరు చిత్రవిచిత్రకథలను హాస్యములను చెప్పుకొనుచు కోలాహలము చేతురు.

వర్షేవర్షే విజయదశమీ పర్వణిభ్రాజమానే ।
రామస్సీతానుజసహితో జైత్రయాత్రాం విధాయ ।

యస్మిన్ విద్యాలయవరిసరే రాజతే మండపోన్యః।
సోయం వైద్యాలయ యమదిశి ప్రోన్నత స్తంభయుక్తః॥ 144

తా॥ ఏటేటను విజయదశమినాడు రామునకు పారువేటకు బోయి విజయంచేయు మండపము వైద్యాలయమునకును నాంగ్లపాఠశాలకును సమీపమున నున్నది.

వారాంగనలు.

కించానంగ ప్రబలజగతీరాజ్య సర్వస్వ భూతాః,
వీక్షామాత్రాపహృత మదనా మోఘపుష్పేషు గర్వాః।
వీథ్యాం వీథ్యాం నిగళితయువ శ్రేష్ఠ మత్తేభసంఘాః।
భద్రాద్ర్యాఖ్యే నిగమతిలకే వారముఖ్యాశ్చరంతి॥ 145

తా॥ భద్రాచలమున నన గరాజ్యసర్వస్వాత్రై నయనప్రసార మాత్రమున యువ మదగజముల సంకిళ్లువేయు వారముఖ్యలు ప్రతివీధియందున దిరుగుదురు.

గమనేషు విశేషచాతురీం। గణికాశ్శిక్షితవత్య ఏవతాః।
పురసంచరణేషుకాననా। ధిక్కృతానాం మదదంతివర్గతః। 146

తా॥ వనశాఖాధికారుల యేనుగు లూరదిరుగుచుండ జూచి యూయూరిగణికలు నడకల చాతుర్యమును నేర్చుకొనియే గజగమన లనబడుదురు.

భద్రాచలే భాసురదృష్టిపాత్రై। వీథీషువీథీషు విలాసినీనాం
వినాపరాధం బహుశోయువానః। సర్వేప్యపాంగ శృంఖలితాభవంతి॥ 147

తా॥ భద్రాచలమున నిరపరాధులగు యువకులు ప్రతివీధియందును విలాసినుల యపాంగవీక్షణములను గొలుసులతో కట్టివేయబడుచున్నారు.

భక్తైర్భద్రాచలపురమభివ్యాప్య రమ్యానిబద్ధాః।
సీతారామ ప్రసన్నవసనకృతే మండపా స్తత్రతత్ర।

పౌష్యే రామోదశసుదివసస్సేష్వేక మేకం స్వరూపం,
ధృత్వాసీతానుజ సహచరైర్త్యేషు లీలాస్తనోతి ॥ 148

తా॥ అనేకులు భక్తులు భద్రాచలమున నన్నివైపులను నక్కడక్కడ మండపములగట్టించిరి. పుష్యమాసమున పదిదినములు స్వామి ఒక్కొక్క రూపముధరించి ఆ యా మండపములయందు వేంచేయును. అక్కడ హరికథాదులు ప్రతిదినమున జరుగును.

ఆవులు లేగలు.

ప్రాతఃపీతాః బద్ధవత్సానిచయా గత్వావనాయ్యాంజసా ।
ఆసాయం యవసాయగోపనివహై ర్ధాటాఢ్యగావోవనే ।
సాయం సంస్మృతవత్సకా స్స్రుతపయఃపూరోధసస్త్వరం ।
ధావంత్యః పురబాహ్యఏవకలితాః ప్రత్యుద్గతైర్వత్సకైః ॥ 149

తా॥ భద్రాచలమున నావులు లేగలు పాలుతాగిన పిమ్మట నడపికిబోయి మేతకై గోపకులతో నచ్చటచ్చట సాయంకాలమువరకును దిరిగి ప్రొద్దుగ్రుంకువేళ లేగలు జ్ఞాపకమునకురాగా పొదుగులుచేపగా త్వరతో బరుగునవచ్చి యూరివెలుపలనే యెదురువచ్చిన లేగలతో గలిసికొనుచుండును.

సాయం భద్రాచలపరిసరే సంఘశో బాలవత్సాః ।
హాః ధారాన్తైః ప్రతిపద సమాహూతగావశ్చరంతి ।
ఆపీనానాం పృథుతరతయాంతో త్సుకాశ్చాపిగావః ।
మందం మందంచరితయవసాః కాననాచ్చంక్రమంతే ॥ 150

తా॥ మఱికొన్ని చిన్నలేగలు నూరివెలుపల కొంత ప్రొద్దుండగనే గుంపులు గుంపులుగాచేరి అమ్మాయని యడుగడుగున కఱచుచు తిరుగుచుండును. కొన్ని యావులు మరులుగలిగినను పొదుగుల బరువుచేతను కడుపునిండ మేసియుండుటచేతను పరుగిడలేక మెల్లమెల్లగా నడవినుండి నడచివచ్చును.

శ్రుత్వావత్సధ్వనిమథపయఃప్రస్రవయుక్తోధసోలం ।
ఊధోభారాత్కథమపి పదాన్యాశుసంచారయంత్యః ।
వత్సాహ్వానం ద్రుతతరమమూః కుర్వతేహుంరవేణ ।
జ్ఞాత్వామాతుర్ధ్వనిమలమమీధావితుంప్రారభంతే ॥ 151

తా॥ మెల్లమెల్లగ నడివచ్చు సమయమున కొంతదూరమున నె లేగలఱపు విని బరువులగు పొదుగులు గలుగుటచే నావులు బలవంతముగ నడుగుల త్వరగా నిడుచు హుమ్మని బదులుపలుకుచు దానిని గుర్తించి లేగలు తల్లులకెదురుగ చెంగలించును.

దృష్ట్వామాతుస్స్తబ్ధకర్ణం స్వరూప ।
పుచ్ఛోత్తానాం లూమసంచాలయంతః ।
ఉత్క్షిప్యోర్ధ్వం క్షీరపానే ప్రవృత్తాః ।
కేషాం నస్యుః ప్రీతయే బాలవత్సాః ॥ 152

తా॥ అట్లు పరువెత్తుచు చెవులు నిక్కబట్టి తలులవంక జూచి యుత్సాహమునుమడింపజేయుచుబడి తోకలాడించుచు కుమ్మికుమ్మి పాలుద్రావు నాచిన్నలేగల జూచువారికెవరి కానందము గలుగదు?

—♦ బడిపిల్లలు. ♦—

క్రీడాలోలాః కరతలగతైః పుస్తకైస్సంస్మరంతః ।
తాస్తాః క్రీడామనసిసహితాః శ్లాఘయంతస్స్వమిత్రైః ।
ప్రాతర్గోష్ఠార రవిఘటనాన్నిస్సరద్వత్ససంఘైః ।
తుల్యం బాలాస్త్వహరుపరమే పాఠశాలాం త్యజంతి ॥ 153

తా॥ సాయంకాలమున భద్రాచలపు బడిపిల్లలు చేతుల పుస్తకములబూని యాటలయందలి యుత్సాహముతో దమయుత్తమ మిత్రులతోడ నాడబోవు నాటల శ్లాఘించి చెప్పుచు నుదయమ్మున లేగల దొడ్ల తలుపులుదెరువగనే బయలువెడలు లేగలవలె నాత్రముతో బడినుండి బయలు వెడలుదురు.

—♦ ప్రదోషములు ♦—

శరద్భద్రాచలపరిసరే సంగతానాం బహూనాం ।
గోవత్సానాం బహువిధరవైర్గోపశృంగస్వనైశ్చ ।
సంధ్యాపూజాసమయ విచరద్భేరికాధ్వాననాదైః ।
నీడాయచ్ఛద్విజకులరవైస్సంకులాహి ప్రదోషాః ॥ 154

తా॥ భద్రాచలమున ప్రదోషములెల్లపుడు నూరిపైట కూసికొనిన గోవత్సముల నానావిధరవములతోడను, సంధ్యాపూజాసమయమున మ్రోగించు భేరీధ్వానరవములతోడను, గూళ్లకుచేరు పక్షుల కిలకిలములతోడను సంకులములై యుండును.

సాయం సంధ్యాచరణమిషతస్సంఘశోభద్రశైలే ।
గోదావర్యాం జలవిహరణం కుర్వతే విప్రడింభాః ।
నైతచ్చిత్రం తపసి మిహిరక్రూరకాలే ప్రతప్తాః ।
స్థానాన్నక్రా బహిరుపగతాస్తీరమేవాశ్రయంతే ॥ 155

తా॥ వేసవి భద్రాచలపు విప్రడింభకులు సంధ్యావందనమున కని పోయి గోదావరిలో నీటులాడుచుందురు. ఇదియొక చిత్రము కాదు. ఎండవేడికి కాగిపోయిననీట నిలువలేక మొసళ్లు మడుగులనుండి బయటికివచ్చి పడియుండి యెందరువచ్చి చూచినను కదలవు.

గ్రీష్మే భద్రాచలపరిసరే గౌతమీనీరమధ్యే ।
చిత్రం పద్మాన్యహరహ పరమేవాశ్రయంతే వికాసం ।
యేషాం పార్శ్వే విఘటనభియే వైత్యకంపం వహంతః ।
ద్వంద్వీభూతాశ్శరణవరణం కుర్వతే చక్రవాకాః ॥ 156

తా॥ గ్రీష్మకాలమున భద్రాచలమువద్ద గోదావరీప్రవాహమున నొకచిత్రము జరుగును. ఆచిత్రమేమన:-ప్రొద్దుగ్రుంకువేళ పద్మములు వికసించును. మఱియు వియోగభయమువలనగాబోలు వణకుచు జంటలుగా చక్రవాకములాపద్మముల శరణుజొంది యుండును. (స్నానముజేయు స్త్రీల ముఖములును స్తనములు నిట్లు వర్ణింపబడినవి.)

సాయంకాలే పశుసముదయః పంక్తిశో నీరపానం ।
గోదావర్యా మనుదినమలం సైకతే యాతికర్తుం ।
మందం మందం జలఘటధరా యోషితశ్చంక్రమంతే ।
తీరాన్నీరాత్తపసిసికతే చంద్రికాతుల్యకాంతౌ । 157

తా॥ భద్రాచలమున వేసవిని ప్రొద్దుగ్రుంకు వేళల పశువులు నీరుద్రావుటకును నీళ్ళుతెచ్చుకొనుటకు జలఘటధరలై పడతులును ఒడ్డునుండి వెన్నెలవలెనున్న యిసుకమీదుగా నీటివరకును నీటివద్దనుండి యొడ్డునకును కులుకుచు నడయాడ కన్నులపండువగును.

సర్వే భద్రాచలపురజనా గ్రీష్మకాలేషు సాయం ।
గోదావర్యాం జలవిహరణాజ్జాతహర్షాః ప్రయాంతి ।
తేనైవైతే విగతదురితా యేతు రామస్యభక్తాః ।
నిత్యంస్నాత్వా దశరథసుతం కిం పునస్సేవమానాః ॥ 158

తా॥ వేసవిని భద్రాచలవాసులందరు సాయంకాలమున గోదావరియందు జలవిహారణము చేసి సంతసముతో నిండ్లకేగుదురు. ఆ కారణమున వారి పాపములు పరిహారమైపోవును. నిత్యమును స్నానముజేసి రాముని సేవించు భక్తులజెప్పనేల ?

తస్మాద్భద్రాచలమితిపురం పర్వతశ్చాపి సుభ్రు ।
క్షేత్రం తీర్థం జగతివిదితం యత్సమస్తం పాపహారి ।
ధన్యాసిత్వం చటులశఫరీ ప్రేక్షణే శ్రావితాసి ।
పూర్ణం భద్రాచలపరిచయం ప్రాపితాచాసి మత్తః ॥ 159

తా॥ కావున నో సుదతీ! భద్రాచలమును తీర్థమును క్షేత్రమునై కాశీ గయా ప్రయాగాదులతో సమముగ ప్రసిద్ధిచెందినది. ఓ చంచలాక్షీ! నే జెప్పిన భద్రాచల చరిత్ర నంతను విని ధన్యురాలైతివి గదా !

ఏవంపత్యా ప్రణయమధురం శ్రావితా పూర్వగాథా ।
యుక్తం భద్రాచలపురవరం సా ప్రహృష్టా ననామ ।

పత్యుః పాదాద్ద్విజకులవరస్సోఽపి విద్వాన్ ప్రహృష్టః ।
గాఢాశ్లేషప్రహతవిరహాంతాంచకారాయతాక్షీం ॥ 160

తా॥ ఇట్లు ప్రణయమధురముగ పతి పూర్వగాధలతో గూడ భద్రాద్రిని దెలుప నాసతివిని సంతసమున పతి పాదములబడి నమస్కరించెను. ఆ సరసుడును నామెకు విరహతాపమునయుత ముపశమింప గ్రుచ్చి కౌగలించుకొనెను.

వేదాంతవంశ్య శ్రీరామశ్శేష విద్వన్మణేః సుతః ।
ఆస్థానవిద్వాన్ రామస్య చక్రే భద్రాద్రివర్ణనం ॥ 161

తా॥ భద్రాచలరాముని యాస్థాన విద్వాంసుడును వేదాంతం శేషవిద్వన్మణి సుతుండునగు శ్రీరాముడీ భద్రాద్రివర్ణనమును రచించెను.

ఇతి శ్రీబ్రహ్మణ్యగణ్య నోరి సుబ్రహ్మణ్య వ్యాకరణాచార్య శిష్య శ్రీరామకృత భద్రాచల పురవర్ణనం